


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 22 జనవరి 2026

పేజీలు 13


ప్రభుత్వాలు న్యాయస్థానాలు స్పష్టంగా విద్యావ్యవస్థపై ఆదేశాలు జారీచేస్తున్న కొన్ని విద్యాసంస్థల ధోరణిలో మార్పు రావడం లేదు. ధనార్థనే లక్ష్యంగా విద్య నిబంధనలను ఉల్లంఘిస్తూ ఫీజులుమ్ కు పాల్పడుతున్నారు. అలాంటి సంఘటన ఒకటి అనంతపురంలో వెలుగు చూసింది. ఆ కళాశాల పేరు గొప్పగా ఉన్నప్పటికీ వారు చేసే పనులు అవివేకంగా తయారయ్యాయని తెలుస్తుంది. కేవలం మొత్తం ఫీజులో కొసరు ఫీజు చెల్లించలేదని విద్యార్థులను ఇంటికి పంపిన సంఘటన ఒకటి వెలుగు చూసింది.

రాప్తాడు మేజర్ న్యూస్

# “అ” వివేక కళాశాల!




వివేకానంద జూనియర్ కళాశాల ఫైల్ ఫోటో

## విజ్ఞానం కోల్పోయి విద్యార్థులపై ఫీ జులుమ్

### కొసరు ఫీజు చెల్లించలేదని విద్యార్థులను ఇంటికి పంపిన వైనం

### ఆర్ఐఓ స్పందించాలంటున్న తల్లిదండ్రులు

## ఆ వివరాలను ఒకసారి పరిశీలిస్తే..

రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని పంగల్ రోడ్డులో ఉన్న వివేకానంద జూనియర్ కళాశాల బాలికల ప్రాంగణంలో సంక్రాంతి పండుగ సెలవుల తర్వాత ఇంటి దగ్గర నుండి కళాశాలకు వచ్చిన విద్యార్థిని తల్లిదండ్రులకు కళాశాల గేటు ముందర ఫీజులు మొత్తం కడితేనే లోపలికి పిలుచుకుంటాము లేకపోతే ఇంటికి తీసుకెళ్లండి అంటూ విద్యార్థినులను తల్లిదండ్రులను ఇంటికి పంపిన వైనం చోటుచేసుకుంది. కనీసం గడుపుకోరిన వినకుండా కఠినంగా కళాశాల యాజమాన్యం మూర్ఖంగా వ్యవహరించిందని విద్యార్థిని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేసేది ఏమీ లేక ఇంటి దారిని పట్టామని, కళాశాలకు చెందిన విద్యార్థినిధి 60 వేలు మొత్తం ఫీజు కాగా అందులో 11వేలు బ్యాలెన్స్ ఉండగా ఒక వారం గడువు ఇవ్వాలని కోరినా ఇవ్వకుండా ఫీజు కడితేనే లోపలికి పంపిస్తామని నిర్దాక్షిణ్యంగా బయటికి పంపించేశారు.

03



# హెల్మెట్ ధరించండి

## మీ ప్రాణాలను కాపాడుకోండి

- మీ తలకి రక్షణ అంటే..మీ కుటుంబానికి భద్రత
- చిన్నపిల్లలకు బైకులు ఇవ్వడం మానుకోండి
- రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత : జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: మీ జీవితం ఎంతో విలువైనదని హెల్మెట్ ధరించండి ...మీ ప్రాణాలను కాపాడు కోండి అంటూ శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. ధర్మవరం పట్టణంలో బుధవారం హెల్మెట్ వాడకం పై జిల్లా పోలీస్ శాఖ మరియు జిల్లా రవాణా అధికారులతో కలిసి పట్టణంలో నాలుగు కిలోమీటర్ల మేర బైకు ర్యాలీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ తో పాటు ధర్మవరం పోలీస్ సబ్ డివిజన్ అధికారులు, సిబ్బంది ,రవాణా శాఖ అధికారులతో కలిసి హెల్మెట్ ధరించి బైకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి కరుణ సాగర్ రెడ్డి, డీఎస్పీ హేమంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడు తూ.. 2025 సంవత్సరంలో జిల్లాలో మొత్తం 555,రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోగా,

మిగతా 3లో



## ఏపీ ఈసెట్ కన్వీనర్‌గా ఆచార్య దుర్గా ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ..

అనంతపురం విద్య మేజర్ న్యూస్

జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాల యం అనంతపురంలో ఏపీ ఈసెట్ 2026 కన్వీనర్ గా ఆచార్య బి. దుర్గా ప్రసాద్ భాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ అధికారులు, ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య నాపై నమ్మకం ఉంచి ఈ భాధ్యతలను అప్పగించారని, వాటిని సక్రమంగా నిర్వహిస్తామని విశ్వవిద్యాలయం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ పదవి తనకు వచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ డైరెక్టర్లు, భోధన, భోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ సిబ్బంది పలువురు పుష్ప గుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలియజేశారు.

## ప్రజల సొమ్మును అప్పనంగా

# కాజేస్తున్న కాంట్రాక్టర్లు!

- చేతితో పగులుతున్న సిమెంట్ బ్రిక్స్
- పని వేళల్లో పర్యవేక్షణ లోపం
- పర్సంటేజీలకే తలొగ్గిన అధికారులు
- ఇలాగే నిర్మాణం చేపడితే కూలడం గ్యారంటీ
- నాసిరకంగా హాస్టల్ నిర్మాణాన్ని సందర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు
- పబ్లిక్ గా దందా చేస్తున్న పట్టించుకోని అధికారులు




కనేకల్లు, మేజర్ న్యూస్

కనేకల్ మండల కేంద్రం నందు కనేకల్ రాయదుర్గం ప్రధాన రహదారికి అనుకొని నిర్మిస్తున్న ఎస్సీ హాస్టల్ నూతన నిర్మాణం పనులును ఎమ్మార్పీఎస్ నాయకులు నాగరాజు బుధవారం పరిశీలించారు. హాస్టల్ నిర్మాణం చాలా అధ్వానంగా నాసిరకంగా జరుగుతున్న అధికారులు మాత్రం సూచి చూడనట్లు వ్యవహరిస్తూ ఉన్నారని పర్సెంటేజ్ ఇస్తే చాలు ఎలా నాసిరకంగా నిర్మాణం చేపట్టిన పట్టించుకోరని మండల ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. సిమెంట్ ఇటుకలు నాసిరకంగా చేత్తో పట్టుకొని పగలగొట్టే అద్వాన స్థితిలో ఉన్నాయి. వీటినే కాంట్రాక్టర్లు ఆదాయమే ప్రధాన అవధిగా అలవర్చుకున్న కట్టడం వలన కోట్లలో ప్రజల సొమ్ము ఖర్చుపెట్టి కట్టిన హాస్టల్ భవనం కొద్ది రోజులకే నేలకు దిగబడడం గోడలు చీలడం జరుగుతున్నాయి.

గతంలో కోటలో ఖర్చుపెట్టి హెచ్ ఎల్ సి బిల్డింగు నిర్మాణం చేసిన సంవత్సరానికే కోలడానికి సిద్ధంగా ఉంది. ఈ భవనంలో హెచ్ ఎల్ సి అధికారులు ఒక్కరోజు కూడా ఈ భవనములో పాలన చేసిన దాఖలా లేవు కోట్ల రూపాయలకు ఖర్చుపెట్టి నిర్మించిన ఈ భవనం సెటిల్ ఆడుకొనడానికి మరియు అసంఘాయిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. ఇలాగే నూతనంగా నిర్మించిన వెలుగు కూడా గోడలు పగుళ్లు చీలి గోడలకు కూలడానికి సిద్ధంగా ఉంది.

మిగతా 4లో




## గుంతకల్లు రైల్వే రన్నింగ్ రూమ్‌కు

# ఉత్తమ ప్రతిభ పురస్కారం..

- రైల్వేజోన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డివిజన్లుగా హైదరాబాద్, గుంతకల్లు డివిజన్ల ఎంపిక..
- మరో 4 పురస్కారాలు...03 సంయుక్త పురస్కారాలు..
- ఐదుగురు రైల్వేసిబ్బందికి వ్యక్తిగత పురస్కారాలు...
- 29న, జోనల్ స్థాయి 70వ, వారోత్సవ వేడుకలు..

గుంతకల్లు రైల్వే,మేజర్ న్యూస్: దక్షిణ మధ్య రైల్వే జోన్ వ్యాప్తంగా అత్యుత్తమ ప్రతిభా సామార్థ్యాలను కనబరిచిన డివిజన్లుగా హైదరాబాద్, గుంతకల్లు డివిజన్ లు సంయుక్తం గా ఎంపిక అయ్యాయి. భారతీయ రైల్వే 70వ వారోత్సవాలను పురస్కరించుకుని ఈనెల 29న దక్షిణ మధ్య రైల్వేలో జోనల్ స్థాయి వేడుకలను సికింద్రాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు రైల్వేవర్గా లు తెలిపాయి. 2025లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది కి, విభాగాలకు జనరల్ మేనేజర్ సంజీవ్ కుమార్ శ్రీవాత్సవ ఈసందర్భంగా జరిగే కార్యక్రమంలో జోనల్ స్థాయి విశిష్ట్ రైల్ సేవ వ్యక్తిగత పురస్కారాలను,

మిగతా 3లో

## ఈనారి సిఆర్పి శిక్షణ కార్యక్రమంపై అవగాహన



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలం లోని వెలుగు కార్యాలయంలో గావిసిద్దేశ్వర మండల సమాఖ్యలో ఈబినారీ/ సిఆర్పి లకు శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు.. ఈ నేపథ్యంలో హాజరైన ఈ బినారీ /సి ఆర్ పి, అర్హతలు విధులు బాధ్యతలు గురించి, చేయవలసిన పనులు మరియు చేయకూడని పనులు వివరించడం జరిగింది. ఎస్ హెచ్ జి బుక్స్, మీటింగ్స్, సంఘం నిర్వహణ గురించి ఎండీ ఎంఎల్ యాప్ గురించి లైవ్లీ హుడ్స్ ఫార్మ్ మరియు నాన్-ఫార్మ్ స్త్రీనిధి, ఉన్నతి, సిఐఎఫ్, బ్యాంకు లోన్స్ మొదలైన ట్రైనింగ్ అంశాలను వివరించడం జరిగింది. గంగాధర సార్ డీపీఎం, ఏపీఎం రామకృష్ణ సార్ సీసీలు శ్రీనివాసులు, వేణుగోపాల్, తిప్పేస్వామి, వనజ పాల్గొన్నారు. మండల సమాఖ్య లీడర్లు శివమ్మ మరియు సుధారాణి పర్యవేక్షణలో జరిగింది.

## తమ్మేపల్లిలో కుక్కల దాడిలో 15 గొర్రెలు మృత్యువాత

లబోదిబో అంటున్న బాధితుడు

ప్రభుత్వం ఆదుకోవాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న గొర్రెల యజమాని



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని తమ్మేపల్లి గ్రామంలో బుధవారం వేకువ జామున కుక్కల దాడి ఘటనలో 15 గొర్రెలు మృత్యు వాత జరిగిన ఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది.. బాధితుడు వివరాల మేరకు మండ లంలోని తమ్మేపల్లి గ్రామానికి చెందిన జయరామ్ అనే వ్యక్తికి సంబంధించిన గొర్రెల మందలో రాత్రి ఉండగా, వేకుజామున ఒక్కసారిగా కుక్కల దాడిలో 15 గొర్రెలపై దాడి చేయడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి... ఈ ఘటనపై బాధితుడు జయరాం కన్నీటి పర్యంతమయ్యారు.. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

## పశువుల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి.



పెద్దవడుగూరు మేజర్ నూస్ : ప్రభుత్వం పశువుల రైతుల కోసం 85% సబ్సిడీతో పశు బీమా పథకాన్ని అందిస్తోందని దీన్ని పశు వులు కలిగిన ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని జి వెంకటం పల్లి గ్రామంలో బుధవారం ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని పాడి పశువులు ఎద్దులు లేక దూడలు గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు ఉచితంగా అందజేశారు. అనంతరం 30 చూడి గొర్రెలకు వెరీ బ్యాక్ కంపెనీ ప్రతినిధులు ద్వారా నట్టల నివారణ మందులను ఉచితంగా అందజేశారు ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ మూడు నెలలపాటు ఈ రైతులకు ఉచితంగా నట్టల నివారణ మందులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి రమేష్‌తో పాటు పశుసంవర్ధక సహాయకు లు దుర్గారావు. తిరుపాలు. భక్తన్ బాబు. తిమ్మప్ప. శిరీష. భువన ఆఫీస్ సబార్డినేట్ సత్య రైతులు సర్పంచ్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువుల వినియోగంతో అధిక దిగుబడి

ఏడిఏఎస్ సత్యనారాయణ




విడపనకల్, మేజర్ న్యూస్ : రైతులు సేంద్రియ ఎరువులు వినియోగిస్తే పప్పు శనగ పంటలో ఎండు తెగులు నివారణతో పాటు అధిక దిగుబడి పొందే అవకాశం ఉందని ఏడిఏఎస్ సత్యనారాయణ తెలిపారు. మండలంలోని ఆర్ కొట్టాల గ్రామ పొలాల్లో ఏవో హెచ్. పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించగా ఏడిఏ ఎస్. సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ రైతు జయసింహ పప్పు శనగ పంట పొలాన్ని ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతులకు అవసరమైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోని కంది కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అవసరమైనన్ని ఖాళీ సంచులు, ట్యాగులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. కంది దిగుబడి 12 శాతం తేమ ఉండే విధంగా పంటను ఆరబెట్టాలని ఏడిఏ రైతులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏఈఓ భరత్ రాజ్, ఏఈఓ కైలాస్ నాథ్ రైతులు పాల్గొన్నారు.

## శ్రీ చిక్కణ్ణేశ్వర దేవాలయం ఎండోమెంట్‌కు చెందినది

హుండీ ద్వారా ఆదాయం రూ.6,86,538

ప్రతి ఏడూ హుండీ లెక్కింపు చేయరు ఎందుకు?

ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ ఎంతైనా అవసరం!



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ చిక్కనేశ్వర దేవాలయం గత మూడు సంవత్సరాల నుండి హుండీ లెక్కింపు వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు అధికారులు స్పందించి మూడు సంవత్సరాల నాలుగు నెలల తర్వాత బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమం ఎండోమెంట్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండోమెంట్ కమిషనర్ వెంకట కృష్ణ ప్రసాద్ జిల్లా జాయింట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ మాట్లాడుతూ కనేకల్లు శ్రీ చిక్కనేశ్వర దేవాలయం ఎండోమెంట్ కి చెందిందా లేదా అనే అనుమానాలు పలువురిలో ఉన్నాయని, ఈ దేవాలయము ఎండోమెంట్ కి చెందినది అని వారు తెలిపారు. ముందుగా శ్రీ చిక్కనేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి గావించి హుండీ తాళాలు తీశారు. ఎండోమెంట్ అధికారుల పర్యవేక్షణలో ఆలయ ధర్మకర్త గ్రామ పెద్దల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం మధ్యాహ్నం ప్రారంభించారు. ఉదయం 10 గంటలకు ఉండి లెక్కింపుకి వస్తామన్న అధికారులు మధ్యాహ్నా కి రావడంతో హుండీ లెక్కింపు ప్రారంభమైంది. ఉండి లెక్కింపులో వచ్చిన మొత్తం ఆదాయాన్ని ఆలయం అకౌంట్ యూనియన్ బ్యాంక్ నందు జమ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు ఆలయానికి ఒక కమిటీ ఉండాలని ఒక కమిటీ ఉంటేనే మంచి చెడులు బాధ్యతాయుతంగా పాలన కొనసాగించవచ్చునని చర్చించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో ఈవో దాసు బాబు, ఆలయ ధర్మకర్త ప్రసాద్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### 30 ఏళ్లుగా దళితుడి సాగులో ఉన్న భూమిని..

# మరొకరికి పట్టా ఎలా ఇస్తారు?

- దళితుడుకి అన్యాయం చేస్తే పోరాటం ఉధృతం చేస్తాం
- అనంతపురం రూరల్ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో 30 ఏళ్లుగా దళితుడు సాగు చేసుకుంటున్న భూమిని... రెవెన్యూ అధికారులు ఆర్మీ ఉద్యోగికి పట్టా ఎలా మంజూరు చేస్తారని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రశ్నించారు. దళితుడికి న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం అనంతపురం రూరల్ తహసి ల్దార్ కార్యాలయం వద్ద నాయకులు ,కార్యకర్తలు నిరసన తెలియజేశారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ అరుణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు నాయకులు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలోని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్న బండారు కదిరప్ప తండ్రి రంగప్ప అనంతపురం రూరల్ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామ పొలంలో గత 30 సంవత్సరాలుగా మూడు ఎకరాల భూమిని సాగు చేస్తున్నారని, అయితే ఈ భూమిని 2018లో ఆర్మీ ఉద్యోగి ఉమామహేశ్వర్ రెడ్డి అనే వ్యక్తికి.. రెవెన్యూ అధికారులు పట్టాలు మంజూరు చేశారని .. సాగులో ఎవరున్నారని విచారణ చేసుకోకుండా .. పట్టాలు ఎలా మంజూరు చేస్తారని వారు ప్రశ్నించారు. దళితుడు కుటుంబానికి అన్యాయం చేయడం సరైంది కాదని, ఒక పార్టీ జిల్లా అధ్యక్షుడు భూమికే రక్షణ లేకపోతే, ఇక సామాన్యుల భూముల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. రెవెన్యూ అధికారులు ... ఆ భూమిలో ఎవరు సాగు చేస్తున్నారనే కనీస విచారణ చేయకుండా పట్టా మంజూరు మంజూరు చేయడం అన్యాయం అన్నారు. దళితుడు బండారు కదిరప్ప సాగులో ఉన్న భూమిని.. వారికే దక్కేంతవరకు ఎమ్మార్పీఎస్ పోరాటం కొనసాగిస్తుందని తెలియజేశారు. ఆర్మీ ఉద్యోగి దళితుడు సాగులో ఉన్న భూమిలో ప్రవేశించి మొక్కలను తొలగించి.. దాడికి ప్రయత్నించాడని, అతనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధ్యక్షుడు హరి గోపాల్, ఎంఎస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టీ.ఆదినారాయణ,చేనేత కార్మికుల జిల్లా అధ్యక్షుడు చింతా పురుషోత్తం, బుడగ జంగాల జిల్లా అధ్యక్షుడు సిరిసిల్ల ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు, మల్లికార్జున, శ్రీనివాసులు, నాయకులు రాజు, నవరప్ప, రాజు, మంజునాథ్, బాలాంజ నేయులు కిరణ్, నాగేంద్ర, కూడేరు లక్ష్మణ్, గణేష, దప్పు కళాకారు నాగరాజు, సీనియర్ నాయకులు నాగభూషణ, బండారు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నూతన జేసి విష్ణు చరణ్‌కు స్వాగతం పలికిన పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి: అనంతపురం జిల్లా నూతన సంయుక్త కలెక్టర్ గా నియమితులైన విష్ణు చరణ్ బుధవారం బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆయనను పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి స్వామివారి చిత్రపటం బహుకరించి, దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఈవో బాబు, చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఆత్మకూరు ఆనంద సుబ్రమణ్యేశ్వర స్వామి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కళ్ళు దేవనహళ్లిలో పారిశుధ్య పనులు పరిశీలన



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మ నహాళ్ మండలం కళ్ళు దేవనహళ్లి గ్రామంలో పారిశు ధ్య పనులు బుధవారం ఎంపిడీవో, విజయభాస్కర్ పరిశీలించారు. ప్రతి వీధిలో పారిశుద్ధ పనులను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఓటరు జాబితాలో పొరపాట్లు లేకుండా చర్యలు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు నియోజకవర్గ ఎన్నికల అధికారి తిప్పే నాయక్ తెలిపారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి రాజకీయ పార్టీ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిప్పే నాయక్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో సంబంధిత క్లైములపై ఎలాంటి పొరబాట్లు చోటు చేసుకున్నా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఓటు నమోదు నిరంతర ప్రక్రియ అని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ తహసిల్దార్ ఎస్. మహబూబ్బాషా, వజ్ర కరూర్ తహసిల్దార్ నరేష్ కుమార్, బెలుగుప్ప తహసిల్దార్ అనిల్ కుమార్, ఎన్నికల ఉప తహసిల్దార్ వరప్రసాద్, తెదేపా నాయకులు జంగడి గోవిందు, వరప్రసాద్, వైకాపా నాయకులు ఈడిగ ప్రసాద్, సిపిఐ నాయకులు చెన్నరాయుడు, సిపిఎం నాయకులు మధుసూదన్, విరుపాక్షి, కాంగ్రెస్ నాయకులు సోనియా సీనా, జనసేన నాయకులు అచ్చనాల కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్లు రైల్వే రన్నింగ్ రూమ్‌కు ఉత్తమ ప్రతిభ పురస్కారం..

▸▸ మొదటి పేజీ తరువాయి

జోన్‌పరిధిలో ఎంపికైన 36 జోనల్ ప్రతిభా షీల్డుల పురస్కారాలను విజేతలకు ప్రధానం చేస్తారు.

**రాయలసీమలోని గుంతకల్లు రైల్వే డివిజన్:** కమర్షియల్ విభాగంలో కమర్షియల్ ఇన్స్ పెక్టర్ గా పనిచేస్తున్న అరవేటి నారాయణ స్వామి,విద్యుత్ విభాగం డ్రాయింగ్/డిజైన్ జె ఇ గా పనిచేస్తున్న పి.శరత్ కుమార్, స్టేషన్ సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న ఏ.సురేష్ బాబు, పాయింట్స్ మెన్ గా పనిచేస్తున్న అర్నాబ్ భట్టర్జీ, సెక్యూరిటీ విభాగంలో ఏ ఎస్ ఐ గా పనిచేస్తున్న కె.రవిశంకర్ రావులతో పాటు, ట్రాక్ మిషన్ కేంద్రంలో డిప్యూటీ చీఫ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న కె.తులసీరామ్,హెల్త్, మలేరియా చీఫ్ ఇన్స్ పెక్టర్ గా పనిచేస్తున్న ఎస్ కె రహంతుల్లాలు జీఎం ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యారు. వీరితోపాటు జోన్ పరిధిలో పనిచేస్తున్న మరో 79 మంది రైల్వే సిబ్బంది ఉత్తమ ప్రతిభ పురస్కారాలను జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ నుండి అందుకోనున్నారు. వీటితోపాటు ఎంపికైన మరో 36 విభాగాలకు సంబంధించి జోనల్ స్థాయి ఉత్తమ ప్రతిభ పురస్కారాలను జీఎం ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులకు అందజేస్తారు.

**అలాగే గుంతకల్లు డివిజన్ పరిధిలో:** మొత్తం తొమ్మిది రన్నింగ్ రూములు ఉండగా, గుంతకల్లు రన్నింగ్ రూమ్ జీఎం పురస్కారానికి ఎంపిక అయ్యింది. అదేవిధంగా ఉత్తమ సరుకు రవాణా షీల్డును, ఉత్తమపాఠశాలగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఏకైక రైల్వే ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల, ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం షీల్డును, సెక్యూరిటీ విభాగం షీల్డుల తోపాటు ఉత్తమ ట్రాక్ నిర్వహణ షీల్డును సికింద్రాబాద్,గుంతకల్లు డివిజన్లు షేరింగ్ పద్ధతిలో షీల్డును కైవసం చేసుకున్నాయి. లెవెల్ క్రాసింగ్ ల ఎత్తివేతకు సంబంధించి నాందేడ్, గుంతకల్లు డివిజన్లు షేరింగ్ ప్రాతిపదికన దక్కించుకున్నాయి. మెకానికల్ విభాగానికి సంబంధించిన ఉత్తమ వర్క్ షాప్ షీల్డును తిరుపతిలోని క్యారేజీ రిపేర్ షాప్ (సి ఆర్ ఎస్) ఎంపికైంది.

# హెల్మెట్ ధరించండి

▸▸ మొదటి పేజీ తరువాయి

అందులో 190 ప్రమాదాలు ద్విచక్ర వాహనాలకు సంబంధించినవేనని తెలిపారు. ఈ 190 ద్విచక్ర వాహన ప్రమాదాల్లో 120, మంది ప్రాణాలు కోల్పోయారని, ఇది తీవ్ర ఆందోళన కలిగించే విషయం అన్నారు. హెల్మెట్ లేకపోవడమే అనేక ప్రాణ నష్టాలకు కారణం అని చాలా వరకు రోడ్డు ప్రమాదాల్లో మృతికి ప్రధాన కారణం హెల్మెట్ ధరించకపోవడమేనని ఎస్పీ స్పష్టం చేశారు. భవిష్యత్తులో హెల్మెట్‌ను తప్పనిసరి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని, అందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా ముందుగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వాహనాలు నడుపుతూ మొబైల్ ఫోన్ మాట్లాడకూడదని,మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని హెచ్చరించారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో తల్లిదండ్రులు ఆలోచించాలని, జరగరాని సంఘటనలు జరిగితే కుటుంబాలు వీధిన పడే ప్రమాదం ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మరింత ముమ్మరం చేస్తామని ఎస్పీ తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో, ఆర్టీవో రాణి ,సి ఐ లు రెడ్డప్ప, సునీత, శ్రీధర్, శివరాముడు ,ధర్మవరం సబ్ డివిజన్లోని ఎసలు రవాణా శాఖ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పది విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణత సాధించాలి

### ఎంఈఓ 2 చాపిరి ఎర్రి స్వామి



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు రాష్ట్ర విద్యాశాఖ అమలు చేస్తున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి 2 చాపిరి ఎర్రి స్వామి తెలిపారు. మండలంలోని రాగులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంఈఓ 2 ఎర్రి స్వామి బుధవారం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడుతూ వందరోజుల కార్యాచరణలో భాగంగా ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. సబ్జెక్టుల వారీగా పరీక్షల్లో అడిగే ముఖ్యమైన అంశాల పట్ల ఎంఈఓ 2 చాపిరి ఎర్రిస్వామి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్?ం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో సరస్వతి మాత విగ్రహ ప్రతిష్టకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబును ఆహ్వానించిన అధ్యాపక బృందం



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా నిర్మించిన సరస్వతి మాత, వరసిద్ధి వినాయక స్వామి ప్రార్థన మందిరాల ప్రారంభోత్సవానికి రావాలని కళాశాల అధ్యాపక బృందం నేడు ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ను కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## పందుల యజమానులపై పోలీసులకు ఫిర్యాదు

### పంచాయతీ అభివృద్ధి అధికారి వసికేరి మహేష్



విడపనకల్, మేజర్ న్యూస్ : మండల కేంద్రం విడపనకల్లు గ్రామంలో పందులను విచ్చలవిడిగా వదలకూడదని పలుమార్లు నోటీసులు ఇచ్చినా వాటి యజమానులు నిర్లక్ష్యం ప్రదర్శించడంతో వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పంచాయతీ అభివృద్ధి అధికారి వసికేరి మహేష్ తెలిపారు. పంచాయతీ అభివృద్ధి అధికారి బుధవారం ఎస్ఐ ఖాజా హుస్సేన్ కు పందుల యజమానులపై చర్యలు తీసుకోవాలని రాతపూర్వక ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా పీడీఓ వసికేరి మహేష్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పందుల పెంపకాన్ని గ్రామానికి దూరంగా నిర్వహించాలని వాటి యజమానులకు సూచించినా వారు పట్టించుకోవడం లేదన్నారు. దీంతో వాటి యజమానులపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎస్ఐ ఖాజా హుస్సేన్ వాటి యజమానులను పిలిపించి పందులను రోడ్లపై వదలొద్దని, లేదంటే వ్యాపారులను పిలిపించి తరలిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా పశువుల సంచారంతో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, వాటిని రోడ్లపై వదలొద్దని వాటి యజమానులను పిలిపించి హెచ్చరించారు. పశువులను రోడ్లపై వదిలితే వాటిని గోశాలకు తరలించి యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ట్రస్ట్ నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : రాయదుర్గం శాసన సభ్యులు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులుని కలిసి ట్రస్ట్ నిధులు మంజూరు చేయాలని దర్గా హొన్నూరు మాజీ సర్పంచ్ వై కేశప్ప ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. దర్గా హొన్నూరు గ్రామంలో ఉన్న పోతప్ప స్వామి దేవాలయం నిర్మాణం కోసం టీటీడీ వాణి ట్రస్ట్ నిధులు మంజూరు చేయించాలని గ్రామ టీడీపీ నాయకులు వి ఎల్ రామాంజినేయులు, ఆనంద, వి నాగప్ప, జి ఎర్రిస్వామి బడప్ప వంద్రప్ప, చిన్న లింగన్న నాగరాజు, ఎన్ వన్నూరు స్వామి, తిప్పన్న, ఎ వన్నూరు స్వామి, వద్దే చిన్న వంద్రప్ప నాగన్న, సుంకన్న, తదితరులు ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేశారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : రానున్న 77వ ( జనవరి 26 ) గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు వజ్రకరూర్ తహసిల్దార్ నరేష్ కుమార్ తెలిపారు. బుధవారం తహసిల్దార్ నరేష్ కుమార్ వజ్రకరూర్ సర్పంచ్ మోనాలిసా తో కలిసి వ్యాసరచన పోటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె టి రంగ ప్రసాద్ బాబు మాట్లాడుతూ వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు తహసిల్దార్ నరేష్ కుమార్ తన సొంత నిధులు వెచ్చించి బహుమతులను ప్రధానం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కౌసల్య, అరుణ కుమారి, భాగ్యరేఖ, అశోక్ కుమార్, శ్రీనివాసులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## "అ" వివేక కళాశాల!

*(మొదటి పేజీ తరువాయి)*

టీవీ టవర్ కాలనీకి చెందిన విద్యార్థుని కూడా ఫీజు కట్టలేదని బయటికి పంపించేశారు. చిన్నకుంట గ్రామానికి చెందిన విద్యార్థిని తల్లిదండ్రులు సాయంత్రం వరకు గడువు ఇవ్వాలని కోరిన కూడా పట్టించుకోలేదని 1000 రూపాయలు తక్కువ ఉన్న బయటకు పంపించేసారని ఆవేదనతో వెనక్కి వెళ్లారు. ఈ సంఘటనపై ఆర్ఐఓ చొరవ చూపి ఇలాంటి కళాశాలలపై బుద్ధి చెప్పేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

## మానవ నైతిక విలువల పరీక్షకు 23,733 మంది హాజరు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జిల్లాలో బుధవారం జరిగిన మానవ నైతిక విలువలు పరీక్షకు 24,603 గాను, 23,733 మంది హాజరు కాగా, 870 మంది గైర్హాజర్ కావడం జరిగిందని జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ మరియు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి యం.వెంకటరమణ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. కన్వీనర్, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి 05 పరీక్షా కేంద్రాలను, జిల్లా వృత్తి విద్యాధికారి గురువయ్య శెట్టి 02 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారని తెలిపారు.

## ఎంపీడీవో కార్యాలయానికి నూతన సీనియర్ అసిస్టెంట్



పెద్దవడుగూరు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన పెద్దవడుగూరు ఎంపీడీవో కార్యాలయానికి నూతన సీనియర్ అసిస్టెంట్ గా జగన్నాథ్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో నార్పల మండల ఎంపీడీవో కార్యాలయంలో టైపిస్ట్ విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై పెద్దవడుగూరుకు వచ్చినట్లు తెలిపారు.

## 23న సన్ రైజర్స్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస వేడుక

### పాఠశాల కరస్పాండెంట్ మారెన్న



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన బెలుగుప్పలోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 23వ తేదీ రేపు శుక్రవారం వసంత పంచమి (శ్రీ పంచమి)ని పురస్కరించుకొని అర్చకుల చేత చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస వేడుక నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారెన్న మాట్లాడుతూ మాఘ శుద్ధ పంచమిని వసంత పంచమిగా వ్యవహరిస్తారని, వసంత పంచమి రోజు విద్యాధిదేవత అయిన శ్రీ సరస్వతీ మాత జన్మించిన రోజు కావడంతో విశిష్ట పర్వదినమున అక్షరాభ్యాసం చేయించుకున్న చిన్నారుల్లో గ్రహణశక్తి, జ్ఞాపకశక్తి, మేధాశక్తి, పెంపొంది చక్కటి విద్యావంతులు కాగలరని నమ్మకం. మాఘశుద్ధ పంచమి నాడు పరమమైన చైతన్యాన్ని సరస్వతీదేవిగా ఆరాధించే సాంప్రదాయం మనకు ఋషి సంస్కృతి ద్వారా అందజేయబడిందని, సర్వ జగత్తుకి కారణమైన ఆ పరమేశ్వర చైతన్యాన్ని వారు సర్వవిద్య స్వరూపిణిగా దర్శించారు. వారి దర్శనమే మనకు జ్ఞానం, ఈ పంచమినే శ్రీ పంచమిగా వసంత పంచమిగా వ్యవహరిస్తారన్నారు. ఈ విశిష్టమైన రోజున ప్రతి సంవత్సరం సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల యాజమాన్యం సరస్వతీ పూజ నిర్వహించి చిన్నారులకు అర్చకుల చేత ఉచితంగా అక్షరాభ్యాస కార్యక్రమం చేయిస్తున్నారు. అందులో భాగంగానే ఈ నెల 23వ తేదీ రేపు శుక్రవారం పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ మారెన్న కోరారు.

**CHANGE OF NAME**

I BASAVARAJU PRANAW ADITYA (OLD NAME) Residing at D No ; 1216-d Y S R Police Colony Kadapa District AP- 516001 do hereby declare that I have change my name From BASAVARAJU PRANAW ADITYA (OLD NAME) to BASAVARAJU PRANAW ADDHITYA (new name)hence forth my name being called as BASAVARAJU PRANAW ADDHITYA for all purposes S/o BASAVARAJU VENKATESWARLU.

## అంకాలమ్మ, కుంటెమ్మ జాతరలో పాల్గొన్న యువనేత గుమ్మనూరు ఈశ్వర్





**పామిడి మేజర్ న్యూస్ :** మండలంలో బుధవారం అంగరంగ వైభవంగా జరిగే శ్రీశ్రీ అంకాలమ్మ, కుంటె మ్మ జాతర సందర్భంగా ఆలయ కమిటీ వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు జాతరకు హాజరై అమ్మవారి ప్రత్యేక పూజలో ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్. మొదటగా ఈశ్వర్ కి ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ పామిడి పట్టణం నందు పాత సాంప్రదా యాలను పాటిస్తూ రాతి దూలం లాగుడు పోటీలను నిర్వహించడం చాలా సంతోషం. ఈ కార్యక్రమంలో నేను పాల్గొన్నందుకు నాకు చాలా సంతోషం గా ఉందని తెలిపారు. అనంతరం ఎద్దుల రాతి దూలం లాగుడు పోటీలలో పాల్గొని రాతి దూలం ఎక్కి ప్రజలకు అభివాదం చేశారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా ఇవ్వాలని నిర్వాహకులకు 50 వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, చుట్టుపక్కల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలసిన ఇన్‌చార్జ్ డీఎఫ్ ఓ చక్రపాణి



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :**అనంతపురం జిల్లా ఇంచార్జ్ డీఎఫ్ ఓ చక్రపాణి బుధవారం పట్టణం లోని ఎమ్మెల్యే స్వగృహం లో ప్రజా వేదిక లో అమిలినేని సురేంద్ర బాబు ని మార్యద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా అడవి శాఖ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, అడవి సంరక్షణ చర్యలు, అక్రమ దుంగల రవాణా, నియంత్రణ అడవి శాఖ భూముల పరిరక్షణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో అడవి సంపదను కాపాడే దిశగా చేపడుతున్న చర్యలపై ఎమ్మెల్యేకు డిఎఫ? వివరించారు. అడవి ప్రాంతం లో మొక్కలు నాటడం, గ్రీన్ కవర్ పెంపు, వన మహోత్సవ కార్యక్రమాలపై కూడా సమీక్ష జరిగింది. అదేవిధంగా అడవి పరిధిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, అనే ప్రాణాల వల్ల కలుగుతున్న సమస్యల నివారణకు ప్రభుత్వ సహకారం అవసరమని డిఎఫ? ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో అడవి శాఖ అభివృద్ధికి అన్ని విధాల సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జిల్లా అభివృద్ధితోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రేంజర్ రామచంద్రు డు, సెక్షన్ ఆఫీసర్ శాన్వాజ్, బీట్ ఆఫీసర్ తిమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## 23న విద్యార్థులకు వైజ్ఞానిక ప్రదర్శన

### - కాలవ పౌండేషన్ ఛైర్మెన్ కాలవ భరత్



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ ఎలెక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈనెల 23న పలు సామాజిక కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు కాలవ పౌండేషన్ చేర్మెన్, టీడీపీ యువనాయకుడు కాలవ భరత్ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కాలంలో యువతలో క్రీడలను ప్రోత్సహించామని, సంక్రాంతిని పురస్కరించుకుని మహిళలకు ముగ్గుల పోటీలు కూడా నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రజారోగ్యం, క్రీడలపై అవగాహన కల్పించే దిశగా 23వ తేదీ శుక్రవారం ఉదయం 7 గంటలకు స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహం నుండి లక్ష్మీబజార్, వినాయకసర్కిల్, బళ్లారి బస్టాండ్ మీదుగా సీతారామాంజినేయ స్వామి కళ్యాణమండపం వద్ద నున్న ఎన్టీఆర్ విగ్రహం వరకు 2కే రన్ ఫిట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే రోజు ఉదయం 10 గంటలకు శ్రీ వాసవీ కళ్యాణ మండపంలో విద్యార్థుల కోసం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున యువత తో పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు హాజరై ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వైభవంగా శ్రీరామ తారక మంత్ర హోమం

### రామనామంతో మారు మోగిన విప్లమలై కార్యక్రమంలో హాజరైన ఎమ్మెల్యే దంపతులు

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామ పరిధిలో వెలసిన శ్రీ విప్లమలై లక్ష్మీనరసింహస్వామి ఆలయం విశ్వమా త ఆశ్రమంలో ఏర్పాటు చేసిన హోమ మంటపంలో బుధవారం శ్రీ రామ తార మంత్ర హోమం వైభవంగా నిర్వహించారు 64 రోజుల శ్రీ లక్ష్మీ నారాయణ యజ్ఞం హోమం లో భాగంగా బుధవారం శ్రీ రామ తారకమంత్ర హోమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయకమిటీ గౌరవఅధ్యక్షుడు రామ్మూర్తి స్వామీజీ ఆధ్వర్యంలో ఉదయం అర్చకులు శ్రీ స్వామివారికి సుప్రభాత సేవ పంచామృతాభిషేకం పుష్పాలంకరణ నిర్వహించారు అనంతరం ఆశ్రమంలో హోమా మంటపం లో అశేష జనవాహిని మధ్య శ్రీ రామ తారక మంత్ర హోమం ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ



విప్ కాల్వ శ్రీనివాసులు దంపతులు హాజరై శ్రీ లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆశ్రమంలో మహా మంగళహారతి తీర్థ ప్రసాదం వినియోగం గావించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తాదులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బి స్టీ తిప్పే స్వామి ఉపాధ్యక్షులు ధర్మన్న కోశాధికారులు ఎస్సారెస్ సత్యనారాయణ జిఎం నరసింహులు అకౌంటెంట్ వెంకటేశులు కార్యదర్శి గురు రాఘవేంద్ర ప్రసాద్ సభ్యులు గురునాథరెడ్డి రామిరెడ్డి వెంకటరెడ్డి బాలయ్య రాము నరసింహులు చౌడప్ప వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

# పేరుకుపోయిన ఇంటి పన్ను బకాయిలపై..







### -కొరడా ఝుళిపించిన నూతన కమిషనర్

### - పలు వాణిజ్య రూములు సీజ్

### - బకాయిలు చెల్లించేందుకు సన్నద్ధమవుతున్న యజమానులు

**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం మున్సిపాలిటీ కి వచ్చిన నూతన కమిషనర్ వెంకటరమణయ్య వచ్చి మొదటి రోజే తన మార్క్ ఏమిటో చూపించారు. మునిసిపల్ ఆర్థిక దుస్థితిపై దృష్టి సారించారు. పేరుకుపోయిన పనుల బకాయిలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బందికి సూచించారు . కిందిస్థాయి అధికారులకు సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో సంబంధిత అధికారులు రంగం లోకి దిగారు. ఎక్కడైతే నాలుగైదు సంవత్సరాలుగా బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్న యజమానులపై అధికారులు సిబ్బంది ఉక్కు పాదం మోపారు. పట్టణంలోని శివానగర్ దిమ్మెల సెంటర్ వద్ద సొసైటీ తరపున దాదాపు పది రూములు ఉండగా నాలుగైదు సంవత్సరాలుగా ఆ రూమ్ యజమానులు పన్ను చెల్లించకుండా అద్దె మాత్రం అనుభవిస్తూ వస్తున్నారు. దాదాపు రూ 6.50 లక్షల దాకా పెండింగ్లో ఉండడంతో మున్సిపల్ రెవెన్యూ అధికారులు ఆ రూములన్ని సీజ్ చేశారు. మొత్తం పన్నుల బకాయిలు చెల్లించేంతవరకు రూములు తెరవడానికి వీలులేదని హుకుం జారీ చేశారు. బ్రాహ్మణ వీధి సచివాలయ పరిధిలో ఇంటిపన్ను వసూలకు సంబంధించి సదరి పన్నుల డిమాండు నోటీసులు ఇదివరకే జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే పలుమార్లు స్థానిక సచివాలయ అడ్మిన్, సెక్రటరీ అడిగిన పన్ను చెల్లించకపోగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వస్తున్నట్లు మున్సిపల్ వర్గాలు పేర్కొన్నాయి. వీరికి రెడ్ నోటీసు కూడా జారీ చేసిన పన్నులు చెల్లించకుండా భీష్మించడంతో ఏమి చేయలేని పరిస్థితి సచివాలయ ఉద్యోగుల్లో నెలకొంది. నూతన కమిషనర్ వచ్చి రాగానే మున్సిపల్ ఆర్థిక వ్యవస్థ పై దృష్టి సారించడం మున్సిపల్ అధికారులు సిబ్బందికి సరైన భరోసా ఇవ్వడంతో పన్ను బకాయి దారులకు వణుకు పుట్టించేలా చేశారు. పట్టణంలో ఎవరెవరు ఎక్కడెక్కడ ఇంటి బకాయిలు చెల్లించకుండా పందులు పెడుతున్నారు వారి లిస్టు బయటకు తీసి కొరడా గులిపించేందుకు సిద్ధం కావడంతో చేసేదిలేక యజమానులు దిగివస్తున్నారు. పేరుకుపోయిన బకాయిలు చెల్లించేందుకు సిద్ధం కాక తప్పడం లేదు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు బెస్త రవి, బెస్త శివ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజల సొమ్మును అప్పనంగా

# కాజేస్తున్న కాంట్రాక్టర్లు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇన్ని భవనాలు ప్రధాన సాక్ష్యంగా కనపడుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. ఎస్సీ హాస్టల్ నిర్మాణానికి వాడుతున్న సిమెంట్ ఇటుకలు నాసిరకంగా ఉండడం వలన ఆర్డినరీ సిమెంట్ వాడడం వలన చిప్స్ వేపకపోవడం వలన క్యూ రింగు సరిగా కాలేకపోవడం వలన ఇటుకలు పూర్తిగా నాశనగంగా తయారైన వాడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని తెలుస్తుంది. ఈ నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ కూ పెద్ద ఎత్తున రాజకీయ పలకబడి ఉండడం వలన అధికారులు ఎవరు భవన నిర్మాణం దరిదాపులకు కూడా రావడంలేదని వచ్చిన నోరు మెదపడం లేదని స్థానికులు వాపోయారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల కోసం వారి అభ్యున్నత కోసం కోట్ల ఖర్చుపెట్టి నిర్మాణం చేపడుతున్న డబ్బే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్న కొందరు కాంట్రాక్టర్లు అధికారుల వలన ప్రజా సంక్షేమ కోసం చేపడుతున్న ప్రభుత్వ పనులకు హార్డ్ కట్టు వేయడం జరుగుతుంది. ఈ నిర్మాణం ఇలాగే కొనసాగితే కూలడం గ్యారెంటీ అని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కళ్ళు తెరిచి ప్రధాన రోడ్డు పక్కన ఎస్సీ హాస్టల్ భవన నిర్మాణమును పరిశీలించి నాణ్యమైన నిర్మాణం చేపట్టేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## స్టేషన్ మాష్టర్‌కు జిఎం అవార్డు

**గుత్తి, మేజర్ న్యూస్ :** గుత్తి రైల్వే స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న స్టేషన్ మాష్టర్ సురేష్ బాబుకు విశిష్ట రైల్వే సేవ పురస్కారం (జిఎం) అవార్డు లభించిందినట్లు బుధవారం విడుదలైన జాబితాలో వచ్చినట్లు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా 2025 సంవత్సరంకు సంబంధించి రైల్వే స్టేషన్ మాష్టర్ గా ఉత్తమ పనితనాన్ని గుర్తించి ఊ రైల్వే ఉన్నతాధికారులు సికింద్రాబాద్ జనరల్ మేనేజర్ కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఈ సందర్భంగా సురేష్ బాబుకు రైల్వే అధికారులు, సహాఉద్యోగులు, యూనియన్ నాయకులు అభినందనలు తెలిపారు. గతంలో డి ఆర్ యం అవార్డుకు లభించినట్లు పేర్కొన్నారు. అనంతరం సురేష్ బాబు



మాట్లాడుతూ అవార్డు రావడంతో నాకు మరింత బాధ్యతలు పెరిగిందన్నారు. ఈ నెల 29వ తేది సికింద్రాబాద్ రైల్ కళా రంగ నందు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ చేతులు మీదుగా అవార్డు అందుకుంటున్నట్లు పేర్కొన్నారు. అభినందనలు తెలిపిన రైల్వే ఉన్నతాధికారులు సహా ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.

### ఆధార్ ఫేస్ అథెంటికేషన్‌తో

# లబ్ధిదారునికి డ్రాఫ్ట్ పట్టా

### -రీ సర్వే ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలి
### -పరిగి మండలం లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో, పరిగి మేజర్ న్యూస్:** జిల్లాలోని పెనుగొండ డివిజన్ పరిగి మండలం లో కొనసాగుతున్న డ్రాఫ్ట్ పట్టాదారు పాస్ పుస్తకాల పరిశీలన ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా రీ--సర్వే పూర్తయి నూతన పట్టాదారు పాస్ పుస్తకం జారీ చేయాల్సి ఉన్న గ్రామానికి చెందిన సి.హుస్సేన్ భీ అనే మహిళకు జిల్లా కలెక్టర్ స్వయంగా... ఆధార్ ఫేస్ ఆతేంటి కేషన్ ద్వారాఈ--కేవైసీ పూర్తి చేసి డ్రాఫ్ట్ పట్టా ప్రతిని లబ్ధిదారుకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీ--సర్వే పూర్తయిన గ్రామాలలో పట్టాదారు పాస్ పుస్తకాలలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా అత్యంత జాగ్రత్తగా ధృవీకరణ జరగాలని స్పష్టం చేశారు. పట్టా దారుల పేరు,





కులం, లింగం, ఆధార్ నంబర్, చిరునామా వంటి వ్యక్తిగత వివరాలతో పాటు భూమి విస్తీర్ణాన్ని పూర్తిగా పరిశీలించి ధృవీకరించాలని అధికారులు, లబ్ధిదారులకు సూచించారు. డ్రాఫ్ట్ పట్టాదారులో ఏవైనా లోపాలు ఉంటే తక్షణమే సరిదిద్దుకునే అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని తెలియజేశారు. అనంతరం సిరికోలం రెవిన్యూ గ్రామంలో జరుగుతున్న రీ--సర్వే గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రీ--సర్వే ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, లోప రహితంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. జాయింట్ ఎల్పీఎంల కారణంగా సంక్షేమ పథకాల లబ్ధి కోల్పోయే పరిస్థితులు తలెత్తవచ్చని, వాటిని వెంటనే సబ్ డివిజన్ చేయించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పరిగి కేజీబీవీ పాఠశాల, కోడిగిన హళ్లిలోని అంధుల పాఠశాలలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థులకు అందజేస్తున్న ఆహార పదార్థాల నిల్వలను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం తప్పనిసరిగా అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే విద్యార్థులకు కెరీర్ గైడెన్స్?లో మెరుగైన శిక్షణ అందిం చాలని ఉపాధ్యాయు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హసీనా సుల్తానా, ఎంపీడీవో రెడ్డప్ప, రీ--సర్వే మండల, గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు, కేజీబీవీ, అంధుల పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ఎంఈఓ తదితరులు పాల్గొన్నారు.

---

### పారదర్శకంగా రైతుల నుండి

# కందులు కొనుగోలు చేయాలి

### – జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్క్ఫెడ్ ద్వారా ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రాల ద్వారా పార దర్శకంగా రైతులకు ఎటువంటి ఇబ్బం దులు సమస్యలు ఫిర్యాదులు లేకుండా కొనుగోలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అధికారులకు సూచిం చారు. బుధవారం మండల పరిధిలోని రాళ్ల అనంతపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కందులు కొనుగోలు చేసిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని కందులు విక్రయించడానికి వచ్చిన రైతులు ఇబ్బందులు పడకుండా, పారదర్శకంగా కొనుగోలు చేయడానికి చర్యలు చేపట్టాలని, రైతులకు అవసరమైన సలహాలు సూచనలు, కందుల నాణ్యత ప్రమాణాలు, ప్రభుత్వం అందించే ధర వివరాలు తెలియజేయాలని, రైతులు ఇబ్బందులు పడకుండా తగు రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు, రైతు సేవా కేంద్రాలలో ఇప్పటివరకు ఎందరు రైతులు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఎంతమంది రైతుల నుండి సేకరించారు అనే వివరాలను



అధికారులు నుండి ఆరా తీశారు, మండల వ్యాప్తంగా సుమారు 7561 ఎకరాలలో కంది పంట సాగు చేయడం జరిగిందని, ఎకరాకు సరాసరిన నాలుగు క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, ఇప్పటివరకు 29 మంది రైతుల నుండి 434 కుంటాల కందులను సేకరించడం జరిగిందని కేంద్ర నిర్వాహకులు, వ్యవసాయ శాఖ అధికారి రవీంద్ర జాయింట్ కలెక్టర్కు తెలిపారు. కంది కొనుగోలు కేంద్రాలపై రైతులకు అవగాహన కల్పించాలని ఈ సందర్భం గా జెసి వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నారాయణ స్వామి రెవెన్యూ సిబ్బంది, నిర్వాహ కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ సమస్యల పరిష్కారానికి ఎప్పుడైనా రావచ్చు

### – ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ హామీ

**తనకల్లు, మేజర్ న్యూస్:** నూతన ఎస్సీ కమిషన్ చైర్మన్?గా బాధ్యతలు స్వీకరించిన జవహ ర్?ను బుధవారం డీవీఎంసీ సభ్యులు, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం



అందజేసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో శ్రీ సత్యసాయి జిల్లాలో ఎస్సీ లకు సంబంధించిన భూమి సమస్యలు చైర్మన్ జవహర్ దృష్టికి తీసుకెళ్లారు. వాటిపై సానుకూలంగా స్పందించిన ఆయన, మీరు ఎప్పుడైనా,ఏ సమయంలోనైనా రావచ్చు. ఎస్సీల సమస్యల పరిష్కారానికి కమిషన్ పూర్తి స్థాయిలో కృషి చేస్తుంది అని భరోసా ఇచ్చారు. అదే విధంగా, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం లో పాల్గొనే, వారికి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా డీ వీఎంసీ సభ్యులు, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా చైర్మన్ చెరుకూరి గంగులయ్య, సంస్థ వర్కింగ్ చైర్మన్ గొల్లపల్లి నాగేంద్ర, ధర్మవరం డివిజన్ జనరల్ సెక్రటరీ ఇల్లూరి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తలకు భరోసా

### కార్యకర్తలను పరామర్శించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్

**పామిడి మేజర్ న్యూస్** మండలంలో అనుపల్లి గ్రామంలో టిడిపి కార్యకర్తలని పరామర్శించిన గుమ్మనూరు ఈశ్వర్ గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ. గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పామిడి మండలం అనుంపల్లి గ్రామం నందు స్థానిక టీడీపీ నాయకులు లోతుల ఓబులేసు డయాలసిస్



చేపించుకుని ఇంటిదగ్గర ఉంటున్న విషయం తెలుసుకుని ఈరోజు అనుంపల్లి గ్రామానికి వెళ్లి ఆయన్ను పరామర్శించి 5000రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం అందించి మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం అనుంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సోషల్ మీడియా కన్వీనర్ ఆవుల శివ అభిరామ్ గారి అన్న అనుంపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ ఆవుల ఓబులేసు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం లో గాయపడిన విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి ఆవుల ఓబులేసు నీ పరామర్శించి త్వరగా కోలుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమం లో అనుంపల్లి గ్రామ టీడీపీ నాయకులు మరియు పామిడి మండల మరియు పట్టణ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి డ్రాయింగ్ పోటీలలో విజేతగా ఆమిదాలగొంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థి..

### – బహుమతిని అందుకున్న విద్యార్థి నిహార్

**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల ఆమిదాలగొంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి నిహార్ సత్యసాయి జిల్లా బుక్కపట్నం డైట్ కళాశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి డ్రాయింగ్ పోటీలలో విజేతగా నిలిచి డైట్ కళాశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ చేతులమీదుగా ద్వితీయ బహుమతిని అందుకున్నాడు దీంతో పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా.. బుక్కపట్నంలోని డైట్ కళాశాల





ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. జిల్లాస్థాయి డ్రాయింగ్ పోటీలలో విజేతగా నిలిచి ద్వితీయ బహుమతిని అందుకున్న విద్యార్థి నిహార్ మడకశిర మండలంలో ఆమిదాల గొంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఒకరు కావడం మండలానికి పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ప్రత్యేక గౌరవాన్ని తీసుకువచ్చిందన్నారు ఈ ఘన విజయం మరియు విద్యార్థి ప్రతిభకు కృషికి నిదర్శనంగా నిలవడమే కాకుండా పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్యకు ప్రతిబింబంగా నిలుస్తుందన్నారు ఈ సందర్భంగా విజేతగా నిలిచిన విద్యార్థి నిహార్ కు అతనిని నైపుణ్యాలతో తీర్చిదిద్దిన డ్రాయింగ్ టీచర్ నరహరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ కు పాఠశాల ఉపాధ్యాయులకు హృదయపూర్వక అభినందనలు ధన్యవాదములు తెలియజేశారు. అనంతరం విద్యార్థి నిహార్ జిల్లాస్థాయి పోటీలకు వెళ్లడానికి కృషిచేసి సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ కు డ్రాయింగ్ టీచర్ నరహరి కృతజ్ఞతలు తెలియజేశారు.

### జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా

# వడ్డే వెంకట్ బాధ్యతల స్వీకరణ

### - శుభాకాంక్షలు తెలిపిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రంథాలయ అధికారులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా వడ్డే వెంకట్ బుధవారం నగరంలోని జిల్లా ప్రధాన గ్రంథాలయ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.



తొలుత వేద పండితుల పూజలు నడుమ గ్రంథాలయ అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. బాధ్యతల స్వీకరణ అనంతరం నూతన చైర్మన్ వడ్డే వెంకట్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి, పాఠకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి గ్రంథాలయ ఉద్యోగులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తానని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మరింత పురోగతి సాధిస్తుందని, తాము పూర్తి సహకారం అందిస్తామని సిబ్బంది ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం రాజకీయ పార్టీల నాయకులు, గ్రంథాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది నూతన చైర్మన్ కు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ,ఉద్యోగసంఘం నాయకులు కమ్మన్న, రాజు, ప్రతాపరెడ్డి,జయరాం,శ్రీనివాసులు, రవికుమార్ నాయుడు,గోవిందు,రామాంజినేయులు, భాస్కర్, వివిధ మండలాల గ్రంథాలయ పాలకులు, కార్యాలయ సిబ్బంది రామంజీనమ్మ, కిరణ్,జీవనా, బాలచేంద్ర, జి. యం. భాషా తదితరులు పాల్గొన్నారు.

## గూగూడు కుళ్లాయి స్వామి ఆలయంలో వేలం పాట

**నార్పల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని శ్రీ గూగూడు కుళ్లాయి స్వామి సన్నిధానం నందు శు క్రవారం ఉదయం 10 గంటలకు వేలం పాటు నిర్వహిస్తున్నట్లు ఆలయం కార్య నిర్వహణ అధికారి



సాకేతపురం శోభ తెలిపారు. వేలంపాటలో పాల్గొనువారు పూజ సామాగ్రికి 50 వేలు,సప్లయర్స్ సామాగ్రికి,50 వేలరూపాయలు మొదటనే అందించి పాటదారుని ఆధార్ కార్డు తప్పనిసరి తీసుకురావాలి ఏ పాట దారునికి ఒక సంవత్సరం గడువు ఉంటుందని తెలిపారు.

# ధర్మవరంలో వైషమ్యాలు సృష్టించాలని చూస్తే ఊరుకోం

**పోతుకుంటలో చర్చి పై దాడిని తీవ్రంగా ఖండించిన పరిటాల శ్రీరామ్**
**చర్చిని పరిశీలించి.. దెబ్బతిన్న వస్తువులకోసం ఆర్థిక సాయం**
**పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారన్న శ్రీరామ్**



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** శాంతియుతంగా ఉన్న ధర్మవరంలో వైషమ్యాలు సృష్టించాలని చూస్తే ఊరుకోమని తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం రూరల్ మండల పరిధిలోని పోతుకుంటలో ఉన్న చర్చిపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. చర్చిపై దాడి సంఘటనను తెలుసుకుని బుధవారం ఆయన అక్కడికి వెళ్లారు. చర్చిని పరిశీలించి.. ఘటన ఎలా జరిగిందన్నది ఆరా తీశారు. అధైర్యపడవద్దని.. ఈ దాడి చేసిన వారిని కచ్చితంగా పోలీసులు పట్టుకుంటారన్నారు. చర్చిలో దెబ్బతిన్న వస్తువుల కొనుగోలుకు శ్రీరామ్ రూ.30వేల ఆర్థిక సాయం చేశారు. కొందరు ఆకతాయిలు చర్చిపై దాడి చేసి సామగ్రిని ధ్వంసం చేయడం, నిప్పు పెట్టడం వంటివి హేయమైన చర్యలంటూ శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటనలో బాధ్యులను పట్టుకుని కఠిన చర్యలు తీసుకునే విధంగా చూడాలని పోలీసులను కోరామన్నారు. డీఎస్పీ సహా మొత్తం సిబ్బంది దీనిపై విచారణ చేస్తున్నారన్నారు. ధర్మవరంలో ఇలాంటి చర్యలను సహించేది లేదని.. ప్రభుత్వం ఎవర్నీ ఉపేక్షించదని పరిటాల శ్రీరామ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి గొట్లూరు సింగల్ విండో చైర్మన్ మేకల రామాంజనేయులు,మండల కన్వీనర్ లక్ష్మన్న ప్రధాన కార్యదర్శి విజయ్ సారథి, విజయ్ చౌదరి అమర సుధాకర్, పోతుకుంట రవి, తలారి వెంకట లక్ష్మమ్మ, వంట రమేష్, పోతుకుంట రమేష్ పోతుకుంట హరి, వాల్మీకి అశోక్ తదితరులు పాల్గొన్నారు

# నూతన పట్టాదారు పాస్ పుస్తకాలలో పొరపాట్లకు ఆస్కారం ఉండరాదు

**జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్**



**ధర్మవరం, రూరల్ మేజర్ న్యూస్** ధర్మవరం మండలం రావుల చెరువు, తాడిమర్రి మండలం సిసి రేవు గ్రామాలలో కొనసాగుతున్న డ్రాఫ్ట్ పట్టాదారు పాస్ పుస్తకాల పరిశీలన ప్రక్రియను జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... రీ--సర్వే పూర్తయిన చోట ఫిబ్రవరి 2 నుంచి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తారని తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకాలలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఉండరాదని... తప్పొప్పులకు తావు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జేసి సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రతి పట్టాదారు యొక్క వ్యక్తిగత సమాచారం అంశాలను జాగ్రత్తగా ధృవీకరించాలని సూచించారు. పట్టాదారుల పేరు, కులం, లింగం, ఆధార్ నంబర్, చిరునామా వంటి వివరాలతో పాటు, భూమి విస్తీర్ణాన్ని పూర్తిగా పరిశీలించి ధృవీకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రీ--సర్వే ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, లోపరహితంగా ఉండాలని స్పష్టం చేశారు. రీ--సర్వే ప్రక్రియ ద్వారా రైతులకు సరైన, ఖచ్చితమైన భూసంబంధిత హక్కులు అందేలా ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలని జేసి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, తాసిల్దారులు సురేష్ బాబు, భాస్కర్ రెడ్డి, రీ సర్వే డీటీలు, వీఆర్వోలు, వీఎస్ లు తదితరులు పాల్గొన్నారు

## నార్పలలో 'పొలం పిలుస్తోంది'

**నార్పల మేజర్ న్యూస్** మండలంలోని రైతు సేవ కేంద్రంలో బుధవారం "పొలం పిలుస్తుంది" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి శ్రీ చన్న వీరస్వామి గారు మరియు ప్రాజెక్టు డైరెక్టర్, ఆత్మ -- అనంతపురం పద్మలత హాజరై రైతులతో ప్రత్యక్షంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ డిపార్ట్మెంటల్ కార్యకలాపాలు, ప్రభుత్వ పథకాలు, అలాగే సేంద్రీయ ఎరువుల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి విస్తృతంగా అవగాహన కల్పించారు. సేంద్రీయ వ్యవసాయం ద్వారా నేల సారాన్ని పెంపొందించడం, పంట ఖర్చులు తగ్గించడం, దీర్ఘకాలంలో స్థిరమైన దిగుబడులు సాధించడం వంటి అంశాలపై వివరించారు.

రైతులు తమ పంటలకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటికి తగిన సలహాలు మరియు పరిష్కార మార్గాలను సూచించడం జరిగింది. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పాల్గొన్న రైతులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి సంబంధిత గ్రామ వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొనడం జరిగినది.

## పశువులకు శస్త్ర చికిత్సలు

**నార్పల మేజర్ న్యూస్** మండల పరిధిలోని గడ్డం నాగేపల్లి గ్రామంలో పశువులకు శస్త్ర చికిత్సలు చేయు ప్రోగ్రాం నిర్వహించారు. ఈ ప్రోగ్రాం లో ముఖ్య అతిథులుగా శస్త్ర చికిత్సలకు సంబంధించిన డాక్టర్లు హాజరయ్యారు.గ్రామంలోని పశువులను శస్త్ర చికిత్సలు చేయు స్థలానికి గ్రామంలోని ప్రజలు పశువులను తీసుకువచ్చి సంబంధిత చికిత్సలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి సుప్రజ, శ్రీనివాసులు, జయరాం, గ్రామ సర్పంచ్ నాగన్న , ఏ హెచ్ ఏ ఎస్ తదితరులు పాలుగొన్నారు.

# 'పది' విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ



కుందుర్పి(మేజర్ న్యూస్) పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితస్టడీ మెటీరియల్ అందించి తన ప్రత్యేకతను చాటుకున్న విశ్రాంతాత ఉపాధ్యాయులు తిప్పేస్వామి.మండల పరిధిలోని తెనగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 50 మంది విద్యార్థులకు కరిగానపల్లి గ్రామ నివాసి, కరిగానిపల్లి స్వామివివేకానంద స్ఫూర్తికేంద్రం గౌరవఅధ్యక్షులు విశ్రాంతత ఉపాధ్యాయులు తిప్పేస్వామి ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించారు. పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులు దస్తగిరి విద్యా కమిటీ చైర్మన్ మల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన తిప్పేస్వామి మాట్లాడుతూ నేటికంప్యూటర్ సమాజంలో ప్రతి విద్యార్థికి తమతల్లిదండ్రులు అందించాల్సిన ఆస్తి, ఇతరులు దోచుకోలేని ఆస్తి కేవలం చదువేనాని ప్రతి తల్లిదండ్రి తమపిల్లలను ఉన్నతచదువులు చదివించాలన్నారు. విద్యార్థులందరూ మంచి మార్కులతో పాసై పాఠశాలకు, ఉపాధ్యాయులకు మీతల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు ఈకార్యక్రమంలో స్వామి వివేకానంద స్ఫూర్తి కేంద్రం కమిటీ సభ్యులు, పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ రోడ్లకు మహర్దశ

**బీటీరోడ్లకు భూమిపూజ చేసిన మహేష్ చౌదరి**



ధర్మవరం రూరల్,మేజర్ న్యూస్ మండలంలోని చింతలపల్లి, వసంతపురం గ్రామాలకు వెళ్లే రహదారి అధ్వానంగా తయారుకావడంతో కూటమి ప్రభుత్వం నూతన బీటీరోడ్లకు నిధులు మంజూరు చేసింది. దీంతో బుధవారం పంచాయితీరాజ్ అధికారి మురళీ, డీఈ పాండురంగారెడ్డి, టీడీపీ క్లస్టర్ ఇన్చార్జ్ మహేష్ చౌదరిలు వసంతపురం క్రాస్ వద్ద భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ఎన్నోఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నా ఆ గ్రామస్థులు నూతన రోడ్డు వేస్తుండటంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జేఈ వంశీకృష్ణ, నాయకులు విజయసారధి, ఏలుకుంట్ల రమణ, చక్కెరయ్య, నారాపురుషోత్తశి. వలి, ప్రసాద్, నాగభూషణ, కాటమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన నూతన కమిషనర్




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పురపాలక సంఘం కార్యాలయ నూతన కమిషనర్ గా పి. వెంకట రమణయ్య బుధవారం ఉదయం పదవి బాధ్యతలు స్వీకరించారు. వీరు కర్నూల్ జిల్లాలో డ్వామా పీడీగా విధులు కొనసాగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ధర్మవరం పురపాలక సంఘ కమిషనర్ గా బదిలీగా రావడం జరిగింది. అనంతరం కార్యాలయ అధికారులు, సిబ్బంది నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన కమిషనర్ పి వెంకట రమణయ్య మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో తాను పురపాలక సంఘ అభివృద్ధికి పాటుపడతానని వారు స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను కలవడానికి వారు పుట్టపర్తి బయలుదేరి వెళ్లారు.

## బీజేపీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ ధర్మవరం నియోజకవర్గం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్?చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్?ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ అభివృద్ధి లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో నిరంతరం ముందుకు సాగుతోందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, జాతీయ నాయకత్వం, అలాగే ప్రజాసేవను ప్రతిబింబించేలా ఈ 2026 క్యాలెండర్?ను రూపొందించడం జరిగిందన్నారు. అలాగే, రాష్ట్ర వైద్య ఒ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని హరీష్ బాబు అన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బీజేపీ నాయకులు నారా కొండయ్య, రామ్మోహన్, డీ.చెర్లోపల్లి నారాయణస్వామి, గంగాధర్, చింతల మొరుసు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల శ్రీరామ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మునిసిపల్ నూతన కమిషనర్



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పురపాలక సంఘం నూతన కమిషనర్ గా పి వెంకట రమణయ్య బుధవారం 9.30 గంటలకు బాధ్యతలు చేపట్టారు. అంతకు మునుపు నూతన కమిషనర్ కు మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి వెళ్లి కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ను అనంతపురంలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరువురు ధర్మవరం మునిసిపల్ కార్యాలయ అభివృద్ధి, పట్టణంలో నెలకొన్న అనేక సమస్యలైనా డ్రైనేజీ, చెత్త, వీధిలైట్లు, ముఖ్యంగా త్రాగునీటి సమస్యపై ఇరువురు చర్చించినట్లు సమాచారం. ధర్మవరంలో అభివృద్ధి బాటలో మీ వంతు పాత్ర పోషించాలని పరిటాల శ్రీరామ్ అన్నట్లు, మీకు మా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని శ్రీరామ్ అన్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో ఎం ఈ సాయి కృష్ణ, పెనుబోలు విజయ్ భాస్కర్, టిడిపి నాయకులు రాంపురం శీన పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా జాగ్రత్త

## విద్యార్థులకు అవగాహన కల్పించిన శక్తిసురక్ష టీం




కుందుర్పి(మేజర్ న్యూస్) సైబర్ నేరగాళ్ళు, ఆన్లైన్ యాప్ల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలంటూ శక్తి సురక్ష టీం సభ్యులు పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల,ఆన్లైన్ యాప్, ప్రజలనుమోసం చేసే ఇతర కార్యక్రమాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలంటూ ప్రజల అప్రమత్తం చేసేందుకు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శక్తి సురక్ష టీం సభ్యులు బుధవారం మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణంలో పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చదువురానివారే కాకుండా చదువు కున్నోళ్ళ సైతం సైబర్ వలలో పడినష్టపోతున్నారు. ఫోన్ చేసి డిజిటల్ అరెస్ట్ లో ఉన్నారని చెప్పినా ,ఆన్లైన్లో ఫుల్ టైం,పార్ట్ టైం పేరుతో వచ్చే ప్రకటనలు,ఏపీకే యాప్, డిజిటల్ అరెస్టులు లాంటివి నమ్మి మోసపోవద్దన్నారు. తాగుడు, గంజాయి, డ్రగ్స్, ర్యాగింగ్ లకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. ఏదైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే1930కు, డ్రగ్స్ వివాదం కొరకు 1972 కు కాల్ చేసి సహాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి ఎసఐవతీచ మహేష్,శక్తి సురక్ష టీం హెడ్ కానిస్టేబుల్ అక్కులన్న పాఠశాల,కళాశాల సిబ్బంది శక్తిసురక్ష టీం సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌ను సన్మానించిన టిడిపి నాయకులు



చిలమత్తూర్ మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా చిలమత్తురు మండల కేంద్రంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన మండల తాసిల్దార్ మనోజ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎగువింటి శ్రీనివాసులు గౌరీశంకర్, మరియు టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన దళిత సంఘాల నాయకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా బుధవారం బాధ్యతలు స్వీకరించిన విష్ణు చరణ్ ను జిల్లా దళిత సంఘాల నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లాలో దళితులు భూ సమస్యల సమస్యలతో చాలా ఇబ్బందులు పడుతున్నారనీ, వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఆయన స్పందిస్తూ దళితుల భూ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు డాక్టర్ హెచ్ అక్కులప్ప, వీసీ కేపార్టీ రాష్ట్ర కార్యదర్శి మండల రమేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు యం రాజు , రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహ , గంగాధర్, రామచంద్ర, పామిడి సుంకన్న, చెన్నప్ప రెడ్డప్ప కాలువపల్లి నాగన్న, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య దిలీప్ కుమార్..



అనంతపురం విద్య మేజర్ న్యూస్: జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల లో బుధవారం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా ఆచార్య బి. దిలీప్ కుమార్ పదవీ భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఉపకులపతి ఓ ఎస్ డి ఆచార్య ఎన్. దేవన్న తనపై నమ్మకం ఉంచి ఈ భాధ్యతలను అప్పగించారని, వాటిని సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు. ఉపకులపతి, రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్ నేతృత్వంలో ఇంజినీరింగ్ కళాశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ పదవులు మాకు ఇచ్చినందుకు ఉపకులపతి, ఓ ఎస్ డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య బి. దిలీప్ కుమార్ ని ఉపకులపతి, రిజిస్ట్రార్, అభినందించారు. అదేవిధంగా పలువురు డైరెక్టర్లు, కళాశాల హెచ్ ఓ డి లు, కళాశాల డిఆర్ లు, ఏ ఆర్ లు, భోధన, భోధనేతర సిబ్బంది, అడహాక్ సిబ్బంది, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పలువురు పుష్ప గుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలియజేశారు.

## మీ రక్షణే మా కర్తవ్యం

నార్పల మేజర్ న్యూస్: మండలం పరిధిలోని ఎస్ కె ఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఎన్.ఆర్.ఎస్.ఎం 2026 అవగాహన కార్యక్రమ నిర్వహించారు.ముఖ్య అతిథులుగా రాజగోపాల్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ హాజరయ్యారు. వాహనదారులు తప్పక పాటించవలసిన సూత్రాలు హెల్మెట్ ధరించడం,సీట్ బెల్ట్ మద్యం సేవించి వాహనం నడపడం మైనర్ల డ్రైవింగ్ ఆటో రిక్షాలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం నిర్లక్ష్యపు డ్రైవింగ్ సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ట్రాఫిక్ లైట్లలోని ఎరుపు, ఆకుపచ్చ మరియు పసుపు రంగుల గురించి మరియు మైనర్ డ్రైవింగ్ లైసెన్స్ మొదలైవాటి పై అవగాహన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన దళిత సంఘాల నాయకులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా బుధవారం బాధ్యతలు స్వీకరించిన విష్ణు చరణ్ ను జిల్లా దళిత సంఘాల నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లాలో దళితులు భూ సమస్యల సమస్యలతో చాలా ఇబ్బందులు పడుతున్నారనీ, వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఆయన స్పందిస్తూ దళితుల భూ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు డాక్టర్ హెచ్ అక్కులప్ప, వీసీ కేపార్టీ రాష్ట్ర కార్యదర్శి మండల రమేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు యం రాజు , రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహ , గంగాధర్, రామచంద్ర, పామిడి సుంకన్న, చెన్నప్ప రెడ్డప్ప కాలువపల్లి నాగన్న, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## చెక్కవారిపల్లికి బస్ సర్వీసు

### – ప్రజల చిరకాల కోరిక నెరవేరింది

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని డి. చెక్కవారిపల్లి గ్రామ ప్రజలకు, పరిసర ప్రాంతాల ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కదిరి నుంచి డి. చెక్కవారిపల్లికి ప్రతిరోజూ బస్సు సర్వీసును ప్రారంభించారు. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు కదిరి నుంచి బయలుదేరే బస్సు ఉదయం 7:55 గంటలకు డి. చెక్కవారిపల్లికి చేరుకుంటుంది.అనంతరం డి.చెక్కవారిపల్లి నుంచి ఉదయం 8 నుంచి 8:30 గంటల మధ్య బయలుదేరి, 9:30 గంటలకు కదిరికి చేరుకునేలా షెడ్యూల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సౌకర్యాన్ని డి. చెక్కవారిపల్లి తో పాటు పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోగలరని అధికారులు తెలిపారు. ఈ బస్సు సర్వీసు ఏర్పాటు చేయడంలో సహకరించిన కదిరి ఆర్టీసీ డిపో మేనేజర్ కు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యను గమనించి వెంటనే స్పందించి బస్సు మంజూరుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన కదిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలకు పరిసర ప్రాంత ప్రజలు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న రవాణా సమస్యకు పరిష్కారం లభించడం తో చెక్కవారిపల్లి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



### ఎన్. బి. డబ్ల్యూ పెండింగ్ కేసులో

## ముద్దాయి అరెస్టు

### – రిమాండ్‌కు తరలింపు

కదిరి, మేజర్ న్యూస్: కదిరి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో కేసులు నమోదైన కోర్టుకు హాజరు కాకుండా ఉన్నటువంటి సుమారు 50 మందిని గుర్తించడం జరిగింది. అటువంటి వారు రెండు, మూడు రోజుల్లో వారు కోర్టుకు హాజరై తగిన వివరణ ఇవ్వకోలేని పక్షంలో వారందరినీ గౌరవ మేజిస్ట్రేట్ గారి ఉత్తర్వుల మేరకు అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని తెలిపారు. బుధవారం గతంలో మర్డర్ కేసులో ముద్దాయిగా ఉండి కోర్టుకు హాజరు కాకుండా తప్పించు కుని తిరుగుతున్న కుటాగుళ్ల గ్రామానికి చెందిన చెరుకూరు అర్జున్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరచగా న్యాయమూర్తి జడ్జి ముద్దాయికి రిమాండ్ పంపడం జరిగిందని, ముద్దాయిని కదిరి సబ్ జైలుకు తరలించినట్లు తెలిపారు.

## ఎస్సీ కమిషన్ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించిన మేకల దాసు

### -ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరైన జిల్లా తెదేపా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



మడకశిర, మేజర్ న్యూస్: విజయవాడలోని ఎన్టీఆర్ భవన్ వద్ద ఉన్న ఎస్సీ కమిషన్ కార్యాలయంలో బుధవారం ఎస్సీ కమిషన్ సభ్యులుగా మేకల దాసు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.తొలుతగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెస్ రాజుకు వారు శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ సభ్యులుగా పదవి బాధ్యతలు చేపట్టిన మేకల దాసుకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీఓ



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని సోమయాజులపల్లి గ్రామం నందు రైతు భరోసా కేంద్రాన్ని, వెల్ నెస్ సెంటర్ ప్రహరి గోడ నిర్మాణ పనులు, చెత్త నిల్వకేంద్రంను ఎంపీడీఓ రామకృష్ణ, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులను వెల్నెస్ సెంటర్ చుట్టూరా నిర్మించుతున్నటువంటి ప్రహరి గోడ పనులను, చెత్త నిల్వ కేంద్రం నందు చెత్త నిల్వల స్థాయిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ పద్మనాభరెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ వరప్రసాద్, నరసింహులు (చిన్నోడు) తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని కటకంవారిపల్లి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి షాదాబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఖరీఫ్ 2025 కు మార్క్ ఫెడ్ ద్వారా కందులు కనీస మద్దతు ధర 8000 రూపాయలతో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.ఒక ఎకరాకు 4.25 క్వింటాలు వరకు ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఒక రైతుకు గరిష్ట ఎకరాలకు సంబంధం చి ఎటువంటి పరిమితి లేదు. కందుల సేకరణ కేంద్రానికి రైతులు గింజలో తేమ 12 శాతం లోపు ఉండాలని మార్క్ఫెడ్ వారు సూచించడం జరిగింది. కందులు వేసిన రైతులు రైతు సేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వివరించడం జరిగింది. అదేవిధంగా యూరియా అధిక మోతాదులో విచక్షణ రహితంగా వాడటం వల్లగా అనేక సమస్యలు ఎదురవుతా యని హెచ్చరించడం జరిగింది. యూరియా ఎక్కువ వాడడం వల్ల నేల నిస్సారం కావడం, తెగుళ్లు పెరగడం, పెట్టుబడులు పెరగడం, వాతావరణ నీటి కాలుష్యం ఏర్పడుతాయి. 500 మిల్లి లీటర్లు నానో యూరియా, 45 కేజీల బస్తా యూరియాకు సమానం. యూరియా అనేది పంటకు మందు లాంటిది మోతాదు మించితే విషంగా మారుతుంది. కాబట్టి రైతులు యూరియా వాడకం లో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ ధికారి షాదాబ్ , వీఏఏ పూజిత, రైతులు పాల్గొన్నారు.

# ‘తండ్రి ఎక్కడ?’ అని పిల్లల ప్రశ్నలు.. ఆవేదనలో రాజేంద్ర భార్య!!

**అనంతపురం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం వద్ద కుటుంబ సమేతంగా నిరసన!!**
**మూడు రోజులుగా సమాచారం లేదు..**
**ఎస్పీ కార్యాలయం వద్ద టమోటా మండీ నిర్వాహకుల ఆందోళన!!**
**అదుపులోకి తీసుకున్న వ్యక్తి ఆచూకీ చెప్పాలని డిమాండ్..**
**భార్యా బిడ్డలతో ఎస్పీ క్యాంప్ వద్ద నిరసన!!**





**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం వద్ద టమోటా మండీ నిర్వాహకులు ఆందోళనకు దిగారు. మూడు రోజుల క్రితం రాజేంద్ర అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నప్పటికీ, ఇప్పటి వరకు అతని గురించి ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంపై కుటుంబ సభ్యులు, మండీ నిర్వాహకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజేంద్రను ఎందుకు తీసుకెళ్లారో, ప్రస్తుతం ఎక్కడ ఉన్నాడో కూడా చెప్పడం లేదని ఆయన భార్య వాపోయారు. తన భర్తను అకస్మాత్తుగా తీసుకెళ్లిన పోలీసులు, మూడు రోజులుగా కుటుంబానికి ఒక్క సమాచారం కూడా ఇవ్వకపోవడం అన్యాయమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజేంద్ర భార్య మాట్లాడుతూ..“మా ఆయన ఏ తప్పు చేశారో కూడా తెలియదు. ఎందుకు తీసుకెళ్లారో అర్థం కావడం లేదు. పిల్లలు నాన్న ఎక్కడ అని అడుగుతుంటే సమాధానం చెప్పలేక కన్నీళ్లు పెట్టుకుంటున్నాను” అని వాపోయారు. ఆమెతో పాటు చిన్న పిల్లలు కూడా ఎస్పీ కార్యాలయం ఎదుటే ఉండి తండ్రిని చూపించాలని కోరడం అక్కడి వారిని కలచివేసింది. సమాచారం లేకపోవడంతో కుటుంబ సభ్యులుభయాందోళనకు గురవుతున్నారని టమోటా మండీ నిర్వాహకులు తెలిపారు.

ఈ విషయమై ఎస్పీ కార్యాలయ సిబ్బందిని సంప్రదించగా, డీఎస్పీ కార్యాలయానికి వెళ్లి వివరాలు అడగాలని సూచించినట్లు బాధితులు తెలిపారు. అయినప్పటికీ, స్పష్టమైన సమాచారం అందకపోవడంతో ఆందోళన కొనసాగించారు. రాజేంద్ర ఆచూకీ వెంటనే తెలియజేయాలని, చట్ట ప్రకారం వ్యవహరించాలని బాధిత కుటుంబం, టమోటా మండీ నిర్వాహకులు డిమాండ్ చేశారు. అనంతపురం రెండవ పట్టణ సిఐ శ్రీకాంత్ రూరల్ సిఐ శేఖర్ వారికి సరిది చెప్పి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని చెప్పడంతో వారు, వెళ్లిపోయారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# అనుమానమే పెనుభూతమై..
# భార్యను నరికి చంపిన భర్త





**రాయదుర్గం, మేజర్ న్యూస్:** భార్యపై అనుమానం పెంచుకున్న భర్త విచక్షణ కోల్పోయాడు. భార్యను ఎలాగైన మట్టుబెట్టాలని ప్రణాళిక రచించుకున్నాడు. జీవితాంతం తోడుంటానని ఏడడుగులు నడిచిన భర్త, భార్య పాలిట కాలయముడయ్యాడు. పతియే ప్రత్యక్ష దైవమని నమ్మి పక్కన పడుకున్న భార్యను కర్కశంగా మచ్చుకత్తితో నరికి కడతేర్చిన ఘటన రాయదుర్గం పట్టణంలో బుధవారం కలకలం రేపింది. బంధువులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని ముత్రాసి కాలనీకి చెందిన కుళాయమ్మ(46) ను 26 సంవత్సరాల క్రితం అనంతపురం టౌన్ 6వ రోడ్డులో ఉండు అలవ మారెన్నకు ఇచ్చి వివాహం చేశారు. వారికి బీటెక్, డిగ్రీ చదివే ఇద్దరు మగపిల్లలు ఉన్నారు. అయితే భార్యపై అనుమానం పెంచుకున్న భర్త భార్యను ఎలాగైన మట్టు బెట్టాలని పన్నాగం పన్నాడు. ఈ క్రమంలోనే భర్తతో గొడవపడిన కుళాయమ్మ భయపడి, ఈనెల 18వ తేదీన పుట్టినిల్లైన రాయదుర్గం కు వచ్చింది. 20వ తేదీ మంగళవారం మారెన్న అత్తారింటికి వచ్చాడు. ముందుగానే తనతో పాటు తెచ్చుకున్న మచ్చు కత్తితో బుధవారం తెల్లవారు ఝామున 3.30 గంటల సమయంలో పక్కన పడుకున్న భార్య తల వెనుక భాగాన నరికాడు. శబ్దం రావడాన్ని గమనించిన కుటుంబసభ్యులు వెంటనే హాహా కారాలు చేయగా, మారెన్న పరారైనట్లు తెలిపారు. రక్తపు మడుగులో ఉన్న కుళాయమ్మను రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స చేసిన వైద్యులు, మెరుగైన వైద్యం కోసం అనంతపురం రేఫర్ చేశారన్నారు. అనంతపురం సర్వజన ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు బంధువులు, కుటుంబసభ్యులు రోదిస్తూ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని పోలీసులు ధర్యాప్తు చేపట్టారు.

# అనవసరంగా గొడవలకు పోతే తాటతీస్తాం:

**హిందూపురం డి ఎస్పి మహేష్.**



లేపాక్షి మేజర్ న్యూస్ హిందూపురం నియోజకవర్గ పరిధి లో గల లేపాక్షి మండలం పులమతి గ్రామంలో ఈనెల 19వ తేదీన రాత్రి వేట కొడవలితో దాడి చేసిన విషయం విధేయతమే ఈ విషయమై డీఎస్పీ ఆధ్వర్యంలో వేట కొడవలితో దాడి చేసిన సాయికుమార్ ను సిఐలు జనార్ధన్, రాజగోపాల్ నాయుడు, ఎస్సై నరేంద్ర తో కలిసి అరెస్ట్ చేయడం జరిగింది, అరెస్ట్ చేసిన తర్వాత గ్రామంలో ఊరేగింపుగా తీసుకువచ్చి ఆకతాయిలకు బుద్ధి చెప్పినట్లు అయిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ,ఆ తర్వాత డీఎస్పీ మాట్లాడుతూ ఈ దాడికి పాల్పడిన సాయికుమార్ ని అరెస్ట్ చేయడం జరిగింద తెలిపారు. గ్రామాల్లో అనవసరంగా గొడవలకు దిగి, రౌడీయిజం చేయాలని చూస్తే తాట తీస్తామని డి.ఎస్.పి ఆకతాయిలకు హెచ్చరించారు, ఇలాంటి సంఘటనలు మీ గ్రామాల్లో కానీ, ఎక్కడైనా జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు

# ప్రజల కష్టాలను తీర్చడంలోనే సంతృప్తి : ఎమ్మెల్యే సురేంద్రబాబు

**ప్రజా వేదికలో సమస్యలు పరిష్కరించడానికి నిమగ్నమైన ఎమ్మెల్యే**
**నియోజకవర్గంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నాం**



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రజావేదికలో ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రజా సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తున్నారు. ప్రజావేదికలో ప్రతి వ్యక్తికు అందుబాటులో ఉండి అర్జీలను స్వీకరించి, సమస్యను సంబంధిత అధికారులకు పరిష్కరించాలని సూచిస్తూ, ప్రజలతో ఎమ్మెల్యే సురేంద్రబాబు మమేకం కావడంతో సమస్యలతో వచ్చిన ప్రజలు వర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై అధికారులు స్పందించకపోతే చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకోవడం, ప్రజా సమస్యలను పరిష్కరించడం నాకు సంతృప్తిని ఇస్తుందని, ఎమ్మెల్యే పేర్కొన్నారు. సహాయం కోసం ప్రజావేదికలో అడుగుపెట్టిన ప్రతి వ్యక్తికి వారి సమస్యలను పరిష్కరించి, ఎమ్మెల్యే వ్యక్తిగతంగా సేవలు చేయడం గర్వించ తగ్గ విషయం అని ప్రజలు ఎమ్మెల్యే పై వర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామంలో నీటి కొరత రాకుండా సంబంధిత అధికారులు పరిష్కరించే దిశగా పని చేయాలన్నారు. రెవెన్యూ సంస్థలపై వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించి, ప్రజలను రెవెన్యూ కార్యాలయాలకు తిప్పకుండా వారి సమస్యలను పరిష్కరించాలని ఆర్డిఓ వసంత్ బాబుకు ఎమ్మెల్యే సూచించారు. వచ్చే మార్చి తర్వాత పింఛన్లు వస్తాయని అప్పుడు పార్టీలకు అతీతంగా అర్హులందరికీ పెన్షన్లు ఇప్పిచ్చేందుకు కృషి చేస్తాన న్నారు. పాల్వాయి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి కనీస అవసరాలను, తాగునీటి, పారిశుద్యం సమస్యపై ఎన్ని సార్లు అడిగిన స్పందించడం లేదని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా, స్పందించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు ఎంపీడీవో కు ఫోన్ ద్వారా మాట్లాడి రెండు రోజుల్లో ఆ గ్రామ సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పంచాయతీ కార్యదర్శి పై చర్యలు చేపట్టేందుకు సిఫార్సు చేస్తామని ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలిపారు. నిరుపేదలకు ఇల్లు పట్టాలు, సకాలంలో రెవెన్యూ అధికారులు ఇవ్వాలన్నారు. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధురాలను ఎమ్మెల్యే చూసి చెల్లించిన ఎమ్మెల్యే మానవత్వంతో తన సొంత నిధులతో ట్రైస్ సైకిల్ తానే ఇప్పిస్తానని వృద్ధురాలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ప్రజల కష్టాలను దృష్టికి తీసుకురావాలని, ప్రజల కష్టాలను తీర్చడంలో నాకు సంతృప్తిని కలిగిస్తుందని, ప్రతి నెలలో పది రోజులు ప్రజల సమస్యల పరిష్కరించడానికి ప్రజా వేదికలో అందుబాటులో ఉంటానని ప్రజలకు ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలిపారు.





# 10వేల మందికి ఇళ్ల పట్టాల పంపిణీ మహోత్సవానికి కదలిరండి

**- క్లస్టర్ కో కన్వీనర్ హేమావతి కృష్ణమూర్తి**



**అమరాపురం మేజర్ న్యూస్ :** మడకశిర పట్టణంలో ఈనెల 23న జరిగే మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు సంద ర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వం ఎంత ప్రతిష్టా త్మకంగా చేపడుతున్న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు కు సన్నద్ధమైన విషయం తెలిసిందే నని మండల క్లస్టర్ కో కన్వీనర్ హేమావతి కృష్ణమూర్తి అన్నారు. వారు మాట్లాడుతూ మడకశిరలో పదివేల మంది కేజీల పట్టాల పంపిణీ మహోత్సవానికి తరలిరావాలని అలానే ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అంటే ఎమ్మెల్యే మాత్రమే కాదు పేద ప్రజల కష్టసుఖాలు తెలిసిన మనసున్న మారాజు అంటూ తెలియజేశారు. ఇందులో మండల పరిధిలోని 11 పంచాయతీ ఇళ్ల పట్టా పంపిణి లబ్ధిదారులు 2000 పైచిలుకమంది ఉండడం వారందరూ నియోజకవర్గ కేంద్రంగా జరిగే ఈ కార్యక్రమంలో భాగస్వామ్య పట్టాను శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండమల తిప్పే స్వామి చేతుల మీదుగా తీసుకొనుటకు లబ్ధిదారులు తరలిరావాలని క్లస్టర్ కోఆర్డినేటర్ హేమావతి కృష్ణమూర్తి కోరారు.




## యాడికిలో వికసిత్ భారత్ పథకం పై అవగాహన

యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం ఎంపీడీవో సమావేశ భవనం నందు బుధవారం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వద్ది రాజశేఖర్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ జీ గ్యారంటీ రామ్ జీ పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, బిజెపి పార్టీ నేతలు, అడిషనల్ ప్రోగ్రాం అధికారి మదిలేటి, ఎంపీడీవో వీర్రాజ్, హౌసింగ్ ఏఈ లోకేష్ కుమార్, ఈశ్వర్ రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికసిత్ భారత్ జీ గ్యారంటీ రామ్ జీ పథకం పేదలకు వరం లాంటిదని, ప్రధాని నరేంద్ర మోడీ పేద కుటుంబం నుంచి ఈ స్థాయికి అభివృద్ధి పొందినట్లు, అందువలన నిరుపేదలకు న్యాయం చేయాలనే అంకితభావంతో కృషి చేస్తున్నట్లు వక్తలు పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలకు ఏడాదికి 125 ఉపాధి పని దినాలు కల్పించిన ఘనత మోడీదేనని వారన్నారు. అవినీతిని కట్టడి చేసేందుకు కూలీలు పని చేసే చోట హాజరు నుండి జీతం చెల్లింపుల వరకు డిజిటల్ బయోమెట్రిక్ విధానం అవలంబిస్తున్నట్లు వారు శ్రీకరించారు. రైతులు వ్యవసాయం చేసే కాలంలో కూలీల కొరతను తీర్చడం ద్వారా రైతులకు ఉపశమనం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు పండు లక్ష్మీదేవి, మురళీకృష్ణ, కేత వెంకటరమణ, రంగస్వామి, జక్కరామయ్య, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

### గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ రైలుమార్గాన్ని

# గడువులోగా పూర్తి చేయండి..

**రెండో రైలు మార్గం పనులను తనిఖీ చేసిన జీఎం శ్రీవాత్సవ..**

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని గుంటూరు-గుంతకల్లు మధ్య జరుగుతున్న డబ్లింగ్ రైలుమార్గం పనులను నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ ఆదేశించారు. వార్షిక భద్రతా తనిఖీ కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం గుంటూరు డివిజన్ పరిధిలోని నంద్యాల-గుంటూరు మధ్య గుంటూరు డి ఆర్ ఎం సుధేష్ణ సేన్, జోనల్ ఉన్నతాధికారులు పద్మజ,కె వి రమణారెడ్డి,బి ఎం మీనా,ఆంజనేయులు రెడ్డి, ఎం.రణధీర్ రెడ్డి,సాయి ప్రసాద్, రామారావు,శ్రీధర్, ధార్యంతో కలిసి ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు.నంద్యాల రన్నింగ్ రూమ్, క్యాంటీన్,క్రూ లాబీ వంటి కీలక సౌకర్యాలను తనిఖీ చేశారు. సిబ్బంది, ప్రయాణికులలో అవగాహన కల్పించడానికి భద్రతా సూచనలపై సమాచార కరపత్రాలను ఆయన విడుదల చేశారు.అనంతరం నంద్యాల నుండి రియర్ విండో తనిఖీలో రైల్వే ట్రాక్?లు, లెవెల్ క్రాసింగ్?లు ఎల్.సి.నం.2196, సిగ్నలింగ్ వ్యవస్థలు, వంతెనలు,సెక్షన్?లోని ప్రముఖ స్టేషన్లతో సహ కీలకమైన భద్రతా అంశాలను పరిశీలించారు. వివిధ ప్రదేశాలలో గేట్?మెన్?లతో ఆయన మాట్లాడారు. వారి పనుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. సురక్షితమైన రైలు కార్యకలాపాలను నిర్వహించడంలో అప్రమత్తంగా ఉండటం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.డబ్లింగ్ రైలుమార్గం పనులను, బొగద వద్ద నిర్మాణంలోనున్న కొత్త సొరంగపు ప్రాజెక్టు పనులను సమీక్షించారు. గిద్దలూరు,కంబం, మార్కాపురం, దొనకొండ అమృత్ స్టేషన్లలో జరుగుతున్న పునరాభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు,ఆధునిక మౌలిక సదుపాయాలను అందించడంలో దోహదపడే పనులను సకాలంలో పూర్తి చేయడానికి, వాటి వేగాన్ని పెంచాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.గుండ్లకమ్మ వంతెన (వంతెన నం.427) భద్రతా అంశాలపై వివరణాత్మకంగా సమీక్షించారు. వినుకొండ,నరసరావుపేట అమృత్ స్టేషన్లలో పునరాభివృద్ధి పనులను పరిశీలించారు. నల్లపాడు రైల్వే స్టేషన్‌లోని సరుకు రవాణా సైడింగ్?ను తనిఖీ చేశారు. సరుకు రవాణా మౌలిక సదుపాయాలపై దృష్టి సారిస్తూ, రైల్వే నెట్?వర్క్?ను బలోపేతం చేయడానికి కార్యాచరణ భద్రత, ఆధునీకరణ ప్రయత్నాలు కలిసి ఉన్నాయని నిర్ధారిస్తోందన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో గుంటూరు డివిజన్ కు చెందిన కీలక విభాగాలకు చెందిన అధికారులు డాక్టర్.ప్రదీప్ కుమార్,రవితేజ,కె.శ్రీనివాస్, డాక్టర్.సిహెచ్.శ్రీనివాస్, సాయినాథ్,రవికిరణ్, విజయకీర్తి తదితరులు పాల్గొన్నారు.





## పాఠశాలలో ఘనంగా జన్మదిన వేడుకలు

బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్: మండల పరిధిలో ని సంతేకొండాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ వనిత మల్లి కూతురు మధుప్రియ రెండవ తరగతి జన్మదిన శుభ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలు విద్యార్థులకు పంపిణీ చేసి అనంతరం విందు భోజనం ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నారాయణస్వామి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, మహేష్ కుమార్,ప్రవీణ్ కుమార్, వంట ఏజెన్సీ ప్రకాష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### బాధ్యతలు స్వీకరించిన

# జేఎన్టీయూఏ డైరెక్టర్లు..

**అభినందనలు తెలిపిన ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం కు సంబంధించి వివిధ విభాగాల డైరెక్టర్లుగా పలువురు బాధ్యతలు స్వీకరించారు. ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆచార్య ఎ. సురేష్ బాబు ఫారిన్, అల్యూమిని అఫైర్స్ (డిఎ, ఎఫ్) డైరెక్టర్ గా, ఆచార్య ఎస్. వసుందర ఇండస్ట్రియల్ రిలేషన్స్, ప్లేస్మెంట్స్ అండ్ స్పాన్సర్డ్ రీసెర్చ్ డైరెక్టర్ గా, ఆచార్య సి. శోబా బిందు, స్కిల్, సాఫ్ట్వేర్ డెవలప్మెంట్, ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టర్ గా, ఆచార్య ఎస్. శారద, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్-1 గా, కోఆర్డినేటర్లు గా డాక్టర్ జి. మమత, ఎనసస్ కోఆర్డినేటర్‌గా, డాక్టర్ బి. ఓంప్రకాష్ ఎన్.ఐ.ఆర్.ఎఫ్. ర్యాంకింగ్ కోఆర్డినేటర్‌గా, డాక్టర్ బి. లలిత అకడమిక్, ప్లానింగ్ కోఆర్డినేటర్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపకుల పతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఉపకులపతి ఓ ఎస్ డి ఆచార్య ఎన్. దేవన్న మాపై నమ్మకం ఉంచి ఈ భాధ్యతలను అప్పగించారని, వాటిని సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. ఉపకులపతి, రిజిస్ట్రార్ నేతృత్వంలో విశ్వవిద్యాలయం, కళాశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ పదవి మాకు ఇచ్చినందుకు ఉపకులపతి, ఓఎస్డి ఆచార్య దేవన్న, రిజిస్ట్రార్‌కి కృతజ్ఞతలు తెలియజేచారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ డైరెక్టర్లు, హెచ్ఓడి లు, భోధన, భోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ సిబ్బంది పలువురు పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలియజేశారు.



## విరుపసముద్రం రోడ్డుకు అనుమతులు

**క్లస్టర్ కో కన్వీనర్ నవీన్ గౌడ**



అమరాపురం మేజర్ న్యూస్: మండల కేంద్రము వయా తమ్ముడే పల్లి మీదుగా సుమారు 10 కిలోమీటర్లు విరుప సముద్రం గ్రామము వరకు మూడు కోట్ల 50 లక్షలు ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలకు అనుమతులు వచ్చినట్లు స్థానిక తెలుగుదేశం పార్టీ యువ నాయకులు క్లస్టర్ కో కన్వీనర్ నవీన్ గౌడ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 14- 10 -2025 నందు చంద్రు బసప్ప రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడం తెలిసిందే. ఫిర్యాదుకు స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు మరమ్మత్తులకు ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చిన సందర్భంగా మరమ్మతులకు టెండర్ల ప్రక్రియ ముగిసిన వెంటనే పనులు మొదలు పెడతారని ఆయన తెలిపారు.



## అధికారులను సన్మానించిన మసూద్ స్వామి దర్గా కమిటి సభ్యులు

**ఎమ్మెల్యే శ్రావణిశ్రీ కి కృతజతలు తెలిపిన దర్గా కమిటి సభ్యులు**

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలో వెలిసిన అతి పవిత్రమైన శ్రీ మసూద్ స్వామి దర్గా ఉరుసు కార్యక్రమం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు ఉరుసు విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన ఎంపీడీఓ భాస్కర్,తరిమెల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శంకర్ నాయక్, డిప్యూటీ ఎంపీడీఓలు విజయ్ కుమార్, అక్బర్, పంచాయతీ సెక్రెటరీ తిప్పేస్వామి మరియు పంచాయతీ సిబ్బందిని శ్రీ మసూద్ స్వామి దర్గా కమిటీ మరియు ముతువల్లి దాదు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యం. ఆదినారాయణ,చెరువు ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ,బోయ నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాదు మాట్లాడుతూ మసూద్ స్వామి దర్గా ఉరుసు కార్యక్రమం విజయవంతంనకు కృషి చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మరియు అధికారులకు, వివిధ పార్టీల నాయకులకు,గ్రామ పెద్దలకు, గ్రామస్థులకు, పంచాయితీ సిబ్బందికి ప్రత్యేక కృతజతలు తెలియజేశారు.




## మేము సైతం సమాజ సేవలో.. యువత ఛారిటబుల్ ట్రస్ట్

కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : పట్టణానికి చెందిన యువత సమాజసేవలో తాము ఉండాలనే సంకల్పం, పదిమందికి తాము కొంత సహాయం చేయడం కోసం యువత ఛారిటబుల్ ట్రస్ట్ పేరుతో ఏర్పాటు చేసిన ట్రస్ట్ లోగో ను శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత బాధ్యతగా మెలిగి సమాజంలో ఆపదలో ఉన్న వారికి చేతనైన సహాయం చేయాలని,చిన్న వయస్సులోనే యువతకు ఇలాంటి మంచి ఆలోచన రావడం చాలా ఆహ్వానించదగిన పరిణామమని యువత సామాజిక స్ఫూర్తితో ముందుకు సాగాలని శుభాకాంక్షలు తెలియజేస్తూ ట్రస్ట్ ఫౌండర్ భాగస్వాములైన సభ్యులను అభినందించారు.

# చెత్తకు నిలయం

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

**ఆసుపత్రి ప్రాంగణంలో పారిశుద్ధ్య లోపం**

**దుర్వాసన వెదజల్లుతున్న పట్టించుకోని అధికార యంత్రాంగం**

అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణం చెత్తకు నిలయంగా మారింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని ఏ దిక్కు చూసినా చెత్త కుప్పలు నుండి అత్యంత దయనీయమైన పరిస్థితి నెలకొంది. పర్యవేక్షించాల్సిన అధికారులు తమ కార్యాలయాన్ని వదలక పోవడంతో పరిస్థితి రోజురోజుకు మరింత దౌర్భాగ్యంగా గా మారుతుంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎలాంటి ఇన్ఫెక్షన్లు దుర్వాసన వెదజల్లకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాల్సిన శానిటేషన్ కాంట్రాక్టర్ తో ఇక్కడి అధికార యంత్రాంగం కుమ్మక్కు నేపథ్యంలో ఇలాంటి పరిస్థితి నెలకొందని వారి తీరుపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఆయా ప్రాంతాలలో కనీసం ఎలాంటి పారిశుద్ధ్య పనులను కూడా చేపట్టకపవడంతో ప్రధాన వార్డులు దుర్వాసన వెదజల్లుతూ తీవ్ర ఇబ్బందికరంగా మారాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగుల బాధలు రోజురోజుకు వర్ణనాతీతంగా మారాయని వార్డులలో ఉండాలంటేనే భయంగా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నూతన కాంట్రాక్టర్ చేస్తున్న పనులకు ఇక్కడి అధికార యంత్రాంగం వత్తాసు పలుకుతున్న



నేపథ్యంలోనే ఇలాంటి పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పారిశుద్ధ్య లోపం అత్యంత దౌర్భాగ్యంగా తయారైన ఇక్కడి అధికార యంత్రాంగంలో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. వారి తీరుపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యతలను పూర్తిగా విస్మరించారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వారి వ్యవహారం అత్యంత దౌర్భాగ్యంగా తయారైందని విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించి రోజువారి పనులలో భాగంగా ఆయా వార్డులను కనీసం పారిశుద్ధ్య పనులను చేపట్టకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు తమ కార్యాలయాలను వదలకుండా కేవలం చోద్యం చూస్తున్నారు అంటూ విమర్శలు వెలువెత్తుతున్నాయి. వారి తీరుపై విమర్శలు వస్తున్న వారు ఏమాత్రం పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. దీనిపై వారి వ్యవహారం అత్యంత అవినీతిమయంగా మారిందని విమర్శలు వినిపిస్తున్నాయి.





## సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అధికారులు, నాయకులు

బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్: నేటి దినపత్రిక సూర్య 2026 క్యాలెండర్ ను ప్రభుత్వ అధికారులు, నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా నేటి దినపత్రిక ముందుంటుందని వక్తలు కొనియాడారు. ప్రజల పక్షాన ఎప్పుడు వార్తల రూపంలో అధికారులను నాయకులను ప్రశ్నిస్తూ ,సూర్య ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.







## అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలు, జంకానాలు పంపిణీ

కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్ మండల పరిధిలోని గోపులాపురం --2 అంగన్వాడీ కేంద్రానికి క్రెడిట్ యాక్సెస్ ఇండియా ఫౌండేషన్ -- క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ లిమిటెడ్ ఆధ్వర్యంలో అవసరమైన మౌలిక సదుపాయాలను అందించారు. రాయదుర్గం బ్రాంచ్ మేనేజర్ రామచంద్రప్ప, ఏరియా మేనేజర్ గంగాధర స్వామి నాయకత్వంలో కనేకల్ ప్రాజెక్ట్ ద్వారా అంగన్వాడీ కేంద్రానికి 34 కుర్చీలు మరియు 2 జంకానాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సిడిపిఓ శ్రీమతి నాగమణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ నాగమణి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల మౌలిక వసతుల అభివృద్ధికి ఇలాంటి దాతల సహకారం ఎంతో ఉపయోగకరమని, దీని ద్వారా చిన్నారులు, గర్భిణీ స్త్రీలు మెరుగైన సేవలు పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి ముందుకొచ్చి సహకారం అందించిన క్రెడిట్



యాక్సెస్ ఇండియా ఫౌండేషన్ సంస్థకు అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ గీత, క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ బ్యాంకు సిబ్బంది పవన్, బసవరాజు, బ్లాక్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకట్ రంగయ్య, అంగన్వాడీ సిబ్బంది సుజా, లాలెమ్మ, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం మార్పులో కుట్ర



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డిఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చి మార్పు చేయడంలో కుట్ర దాగి ఉందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మధుసూదన్ ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నాయకులు బుధవారం సంబంధిత కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వామపక్ష పార్టీలో ఒత్తిడితోనే ఉపాధి హామీ పథకం అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు. వ్యవసాయ కూలీలు, పేద రైతులు, ఇతర వృత్తిదారులకు వలసలు వెళ్లకుండా ఉపాధి హామీ పథకం వారికి తోడ్పాటు అందించిందని తెలిపారు. జనవరి 18వ తేదీ నుంచి 21 వరకు ఉపాధి హామీ పథకం పునరుద్ధరణ పై ప్రచార ఆందోళన కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, సభ్యులు మురళి, రవికుమార్, సిద్ధప్ప, రామాంజనేయులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై మూడు రోజుల శిక్షణ



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం ఉతకల్లు గ్రామంలో ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు పారిశుద్ధంపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నా మని బొమ్మనహాల్ ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. జిల్లా కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో వివిధ మండలాల నుండి 25 మంది డిప్యూటీ ఎండివోలు, 25 మంది గ్రామ అభివృద్ధి అధికారులు శిక్షణ తరగతులకు హాజరవుతారు అన్నారు. ఉతకల్లు గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద జిల్లా స్థాయి రెసిడెన్షియల్ శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. అందరూ తప్పక హాజరు కావాలన్నారు.

## విద్యార్థులపై పశువుల దాడులు

**అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజల ఆవేదన**



కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలో బుధవారం ఉదయం పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులపై వీధుల్లో తిరుగుతున్న పశువులు దాడులకు పాల్పడ్డాయి. కొన్నిచోట్ల పశువులు విద్యార్థులను కొమ్ములతో పొడవడంతో భయాందోళనలు నెలకొన్నాయి. అదృష్టవశాత్తూ పెద్ద ప్రమాదం జరగకపోయిన విద్యార్థులు తీవ్ర భయానికి గురయ్యారు. గ్రామంలో పశువులు నిర్బంధం లేకుండా రహదారులపై తిరుగుతుండటంతో రోజువారీగా ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు తక్షణమే స్పందించి, వీధుల్లో తిరుగుతున్న పశువులను గోశాలలకు తరలించి విద్యార్థులు, ప్రజల ప్రాణాలను కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా పాఠశాల సమయాల్లో పోలీస్?, పంచాయతీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఎస్సై శోభారాణికి ఎమ్మార్పీఎస్ నాయకులు ఘన సన్మానం



అమరాపురం మేజర్ న్యూస్ : మర్యాదపూర్వకంగా నియోజకవర్గ ఎంఆర్పిఎస్ నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు నరసింహన్న మరియు మడకశిర తాలూకు అధ్యక్షులు గంగాధర్ మరియు అమరాపురం మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నాగవనపల్లి శివకుమార్, గుడిబండ మండలం అధ్యక్షుడు మంజునాథ్, ఆగలి మండలం అధ్యక్షులు నరసింహామూర్తి వారి సన్నిహితులతో కలిసి బుధవారం ఆగలి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శోభారానికి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. నీతి నిజాయితీగా విధులు నిర్వహిస్తున్నటువంటి శోభారానికి తమ వంతు సహాయ సహకారాలు విధి నిర్వహణలో సహకారాలు అందిస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జై భీమ్ రాజన్న మరియు స్థానికులతో కలిసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.



### గ్రామీణ ఉపాధి హామీ

# చట్టాన్ని పునరుద్ధరించాలి

**– ఉపాధిని దెబ్బ కొట్టే కొత్త చట్టాన్ని వ్యతిరేకించండి**

**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి రూరల్ పరిధిలోని మల్లయ్య గారిపల్లి గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి కరపత్రాలను పంచడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సాంబశివ, కదిరి పట్టణ కార్యదర్శి బాబ్ జాన్ మాట్లాడుతూ 2005లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వామపక్ష పార్టీల కృషితోనే కేంద్ర ప్రభుత్వం, ఈ పథకం అమలు చేయడం జరిగిందన్నారు. ఈ పథకంలో అత్యధిక మంది కూలీలు, పేద రైతు లు, దళితులు, గిరిజనులు, అట్టడుగు వర్గాల పేదలు, వెనుకబడిన కులాల వారు, మైనార్టీలు, అగ్రకులాలకు చెందిన పేదలకు, ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందని, ఈ పథకంలో మహిళలకు సమాన పనికి సమాన వేతనం అమలుతుందన్నారు. ఇలాంటి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగార్చే విధంగా చట్టాలు చేయడానికి సిఐటియు గా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్పొరేట్ల ఒత్తిడితోనే కొత్త చట్టం తెచ్చిందని ఈ కొత్త చట్టం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై అధిక భారం పడుతుందని పాత చట్టం ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు కేటాయించే వారు కొత్త చట్టం వల్ల రాష్ట్రాలు 40 శాతం కేంద్రం 60 శాతం నిధులు భరించాల్సి వస్తుందని అందువలన ఈ కొత్త చట్టాన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామ్మోహన్, ముస్తాక్ అలీఖాన్, నారాయణ, సుధాకర్ రెడ్డి, శంకర్ రెడ్డి, ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రిలో

# సిబ్బందిని నియమించాలి



**తలుపుల, మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ కొరత వేధిస్తోందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి జగిలి ఈశ్వరయ్య, డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి అంజన్ బాబు , సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సిద్దయ్య తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతుందని,ఉన్నతాధికారులు మాత్రం ఆరోగ్య కేంద్రానికి తనిఖీల కోసం వస్తారు కానీ సిబ్బంది కొరత తీర్చ లేదన్నారు. మండలంలో 17 పంచాయతీలున్నాయని, మారుమూల గ్రామం నుంచి అను నిత్యం ప్రజలు ఆరోగ్య కేంద్రానికి వస్తూ ఉంటారని ఇక్కడ తీరా చూస్తే ఆసుపత్రి నందు స్టాఫ్ నర్స్ కొరత వేధిస్తుం దన్నారు. జిల్లా ఉన్నతాధికారులకు స్టాప్ నర్సులు సిబ్బంది కొరత, ఉందని విషం తెలిసిన నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు స్టాఫ్ నర్సులు, స్వీపర్లు నియమించాలన్నారు.

## కుందుర్పిలో జానపద కోలాట ప్రదర్శన.

**కుందుర్పి(మేజర్ న్యూస్)** మండల కేంద్రమైన కుందుర్పి లో బుధవారం జానపద కోలాట ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో కళా ప్రదర్శనలో భాగంగా సాయంత్రం 6నుండి 10 గంటల వరకు కోలాటం గురువు ఆపిలేపల్లి జయన్న ద్వర్యంలో జైశ్రీరామ్ కళాబృందం ఆధ్వర్యంలో కోలాట ప్రదర్శనలు ఘనంగా నిర్వహించారు.

### బస్ షెల్టర్‌కు అడ్డుగా ఉన్న

# తోపుడుబండ్లను తొలగించండి

**– ఎంపీడీవో నసీమా**

**తలుపుల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో స్థానిక మూడు రోడ్ల కూడలి నందు రోడ్డుకు ఇరువైపులా ఇష్టానుసారంగా తోపుడు బండ్లు ఉంటున్నాయని అలాగే ప్రయాణికులు బస్సు షెల్టర్ కు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఎంపీడీవో నసీమా తోపుడు బండ్లు యాజమాన్యల పై ఆగ్రహించారు. బస్సు సెంటర్ వద్ద బస్సు ఆపి ప్రయాణికులకుసహకరించాలని పలువురికి సూచించారు. విద్యను అభ్యసించడానికి వచ్చిన విద్యార్థులు బస్సు షెల్టర్ కు దారి లేక కిరాణా దుకాణల వద్ద వేచి ఉన్నారని గమనించిన ఎంపీడీవో నసీమా ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థు లకు ఇబ్బందులు కలవకుండా వారి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. బస్సు షెల్టర్ చుట్టు పక్కల ఇష్టానుసా రంగా తోపుడు బండ్లు ఉంచితే అలాంటి వారి పైన జరిమానా విధిస్తామని హెచ్చరించారు. రెండు రోజుల లో వారికి నోటీసులు అందజే యాలని పంచాయతీ కార్యదర్శి రవణప్ప నాయుడుకు ఆదేశించారు. హమ్మయ్య తమ సమస్య తీరినట్లే.. ఎంపీడీవో నసీమా కు విద్యార్థులు కృతజ్ఞతలు తలుపుల



మారు మూల గ్రామాల నుంచి విద్యార్థులందరూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు విద్యను అభ్యసించడానికి వచ్చిన విద్యార్థులు తిరుగు ప్రయాణంలో మండల కేంద్రంలో స్థానిక మూడు రోడ్ల కోడలి సమీపంలో ఉన్న బస్సు షెల్టర్ కు విద్యార్థులు వెళ్లాలంటే తోపుడు బండ్లు ఇష్టానుసారంగా అడ్డంగా ఉంచారని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కనే వారమని తామంత స్వగ్రా మానికి వెళ్లాలంటే విద్యార్థులందరూ కలిసి అక్కడక్కడ దుకాణ దారుల వద్ద నిలిచే వారమని హమ్మయ్య నేటికి తమ సమస్య పరిష్కరిస్తున్న ఎంపీడీవో కు విద్యార్థులు ధన్యవాదాలు తెలుపుకున్నారు.

### తన వ్యవసాయ బోరు ప్రక్కనే

# అక్రమంగా బోరువేశారని ఫిర్యాదు

**– రెండు బోర్లకు అనుమతులు లేవంటూ సీజ్ చేసిన అధికారులు**

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** చెడపకురా చెడేవు అన్న రీతిలో ఓ రైతు తన వ్యవసాయ బోరు పక్కన అనుమతి లేకుండా బోరు వేశారంటూ ఫిర్యాదు చేయగా, పరిశీలించిన అధికారులు రెండు బోర్లకు అనుమతి లేదంటూ సీజ్ చేయడం చర్చనీయాంశంగా మారింది. తహసీల్దార్ నారాయణస్వామి ఈ సంఘటన సంబంధించిన వివరాలు. మండల పరిధిలోని అడవి బ్రాహ్మణపల్లి తండా కు చెందిన రైతు భూక్య సోమేనాయక్ తన నాలు గున్నర ఎకరాల పొలంలో బోరు ద్వారా పంట సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని సమీప పొలానికి చెందిన భూక్య నాగరాజు నాయక్ ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా తన బోరు పక్కన బోరు వేయడం తో తన బోరులో నీరు తగ్గి నష్టపోతున్నట్లు తనకున్యాయం చేయాలని ఫిర్యాదు చేయడంతో బుధ వారం సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని, తమ పరిశీలనలో నాగరాజు నాయక్ ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా, వాల్టా చట్టాన్ని అతిక్రమిస్తూ కేవలం 40 అడుగుల దూరం లో బోరు వేశారని గుర్తించి ఆ బోరును సీజ్ చేయడం జరిగిందన్నారు. అలాగే ఫిర్యాదు దారు సోమే నాయక్ సైతం రెండు సంవత్సరాల క్రితం ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా బోరు వేసినట్లు గుర్తించి ఇరువురి బోర్లను సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సీజ్ చేయడం జరిగిందన్నారు. వర్షాభావ పరిస్థితి ఉన్న ప్రాంతాల్లో భూగర్భ జల సంరక్షణ నిమిత్తం ప్రభుత్వం వాల్టా చట్టాన్ని అమలు చేస్తోందని, వ్యవసాయ బావుల వద్ద ప్రభుత్వ అనుమతితో బోర్లు వేసుకోవాలని, ఏదైనా రైతు వేసుకున్న




వ్యవసాయ బోరు సమీపంలో మరో రైతు బోరు వేయకూడదన్నారు. ఒక వ్యవసాయ బోరు సమీపాన మరో వ్యవసాయ బోరు వేసిన భూగర్భ జలం తగ్గి ఇరువురు రైతులు నష్టపోయే ప్రమాదం ఉన్నందున బోరుబావులు నిర్దేశిత దూరం పాటించాలని వాల్టా చట్టంలో ఉందన్నారు. చట్టానికి వ్యతిరేకంగా బోర్లు వేయరాదు అన్నారు, బాధిత రైతులు ఫిర్యాదు చేసిన అనుమతి లేని బోరులను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. పక్కవారిని చెడప డానికి ప్రయత్నించిన వారు చెడిపోతారని నీతిని ఈ సంఘటన రుజువు చేసిందని స్థానికులు చర్చించుకున్నారు. రైతు ఫిర్యాదు మేరకు బుధవారం భూగర్భ జల శాఖ అధికారి, వ్యవసాయ శాఖ అధికారి, నీటి పారుదల శాఖ అధికారి, విద్యుత్ శాఖ అధికారి, అటవీ శాఖ అధికారి స్థానిక సర్పంచ్, పోలీసులు సంయుక్తంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ పెద్దల సమక్షంలో రెండు బోర్లను సీజ్ చేశారు.

### కె ఎస్ ఎన్ డిగ్రీ కళాశాలలో హాస్టల్ విద్యార్థులపై ఫీజులు

# భారాలు తగ్గించాలి..



- గర్ల్స్ హాస్టల్ విద్యార్థులకు భోజనం సరఫరా టెండర్లు ఆహ్వానించాలి..
- కె ఎస్ ఎన్ డిగ్రీ కళాశాలలో 9 సంవత్సరాల నుంచి ఒకే కాంట్రాక్టర్ భోజనం సరఫరా..
- గర్ల్స్ డిగ్రీ కళాశాలలో హాస్టల్ నిర్వాహణలో పురుషులు ఎందుకు ఉంటున్నారు..
- ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి పరమేష్..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** కెఎసచవతీతీచన్ డిగ్రీ కళాశాలలో హాస్టల్ నిర్వహణ కోసం టెండర్లు ఆహ్వానించాలని ఎసచవతీతీచఫచవతీతీచ ఆధ్వర్యంలో కేఎసచవతీతీచన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎసచవతీతీచఫచవతీతీచ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్ అధ్యక్షులు గిరి మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో ఉన్న మహిళా డిగ్రీ కళాశాల కేఎసచవతీతీచన్ 9 సంవత్సరాల నుంచి ఒకే కాంట్రాక్టర్ హాస్టల్ నిర్వాహణ చేయడంపై విద్యార్థులపై అధిక ఫీజులు భారాలు పడుతున్నాయని, విద్యార్థులపై ఫీజులు బారాలు తగ్గించాలని కోరడం జరిగింది ఒక విద్యార్థి నుంచి ఒక సంవత్సరానికి 25000 వేల రూపాయలు హాస్టల్ నిర్వహణ కోసం కళాశాల ప్రిన్సిపల్ వసూలు చేస్తున్నారు కానీ.. విద్యార్థులు సంవత్సరంలో 8 నెలలు మాత్రమే కళాశాల అనుబంధం ఉన్న హాస్టల్లో ఉంటున్నారు ఒక విద్యార్థికి ఒక నెలకు 3100 వరకు ప్రభుత్వ హాస్టల్లో వసూలు చేయడం అంటే అవినీతికి పునాది వేయడం ఓకే కాంట్రాక్టర్ 9 సంవత్సరాలు నుంచి భోజనం సరఫరా చేస్తున్నారంటే కాంట్రాక్టర్ కు, కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బందికి ఉన్న లావాదేవీలు గురించి అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళా డిగ్రీ కళాశాల అనుబంధ హాస్టల్లో పురుషులకు సంబంధించిన కాంట్రాక్టర్లు, సిబ్బంది పని చేయడం ఎంతవరకు సమంజసం, ప్రత్యేకించి ఆ కాంట్రాక్టర్ కు తొమ్మిది సంవత్సరాల నుంచి కళాశాలలో ప్రత్యేక స్థానం కల్పిస్తుంది ఎవరు.. ఇక్కడ జరుగుతున్న అవినీతి అంశాలపై సమగ్రమైన విచారణ చేసి విద్యార్థులపై ఫీజులు బారాలు తగ్గించాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎసచవతీతీచఫచవతీతీచ జిల్లా కార్యదర్శి పరమేష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనల ఆధారంగా ప్రతి సంవత్సరం హాస్టల్ నిర్వహణ కు ఓపెన్ టెండర్లకు కళాశాల ప్రిన్సిపాల్ ఆహ్వానించాలి కానీ.. ఇప్పటివరకు ప్రిన్సిపాల్ పత్రికా ప్రకటన గాని సర్క్యులర్ రూపంలో గానీ టెండర్ కు ఆహ్వానించకపోవుగా అక్కడ భోజనం సరఫరా చేస్తున్న మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంట్రాక్టర్ కు మద్దతు తెలుపడం విద్యార్థులకు అన్యాయం చేయడమే అవుతుందన్నారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి శివ, నగరు ఉపాధ్యక్షులు నాగభూషణ్, మహేష్,వంశి తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరగని సేవలు అందిస్తున్న

# ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్

- మొదటి వార్షికోత్సవంకు, డీఎస్సీ ఉద్యోగ సాధనకు కృషి చేసిన ఇన్ఫినిటీ ట్రస్ట్
- అభాగ్యుల కష్టాన్ని చూసి సేవలందిస్తున్న ఇన్ఫినిటీ ట్రస్ట్ ...
- ఎన్నో ప్రశంశాలు అందుకున్న ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్...
- రెండవ వార్షికోత్సవానికి మాకోడికి గ్రామంలో తరగతి గదిని నిర్మించిన.. ఇన్ఫినిటీ ట్రస్ట్
- పేదలకు సేవలు అందించడం ఇన్ఫినిటీ ట్రస్ట్ సభ్యుల చొరవతోనే
- అభాగ్యులకు సేవలందించడానికి ట్రస్ట్ ముఖ్య ఉద్దేశం... ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్







**కళ్యాణదుర్గం మేజర్ న్యూస్ :**
మానవసేవే మాధవసేవ అంటూ అభాగ్యులకు అండగా, అలుపెరుగని సేవలు అందిస్తున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్ బృందానికి ఎంతోమంది ప్రముఖులతో అవార్డులు అందుకుంటూ, కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు కన్నీటిని తూర్చే విధంగా సేవలందిస్తున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ కు రెండు రాష్ట్రాల నుండి ప్రశాంశాలతో వెలువత్తాయి. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ గత మొదటి సంవత్సర వార్షికోత్సవం సందర్భంగా మెగా డీఎస్సీ ఉద్యోగ సాధనకు యువతలకు సహకారం అందించి, దాదాపుగా 14మంది ఉపాధ్యాయ ఉద్యోగులుగా తీర్చిదిద్దిన ఘనత ఇన్ఫినిటీ ట్రస్ట్ కే దక్కింది.

ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మాట్లాడుతూ.... నియోజకవర్గంలో మారుమూల గ్రామంలో జన్మించిన నాకు మా తల్లిదండ్రుల కష్టాన్ని చూసి మా కుటుంబం లాగా ఎవరు కష్టపడకూడదు అనే ఉద్దేశంతో 8సంవత్సరాలు వ్యక్తి గతంగాను ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి గత రెండు సంవత్సరాలు మొత్తం 10సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టమన్నారు. ట్రస్ట్ మొదటి సంవత్సరం వార్షికోత్సవం సందర్భంగా నిరుద్యోగులకు మోడల్ ఋజ నిర్వహించి ఉద్యోగ సాధనకు కృషిచేసి దాదాపుగా 14మందికి ఉపాధ్యాయ ఉద్యోగులు గా సాధించేందుకు ట్రస్ట్ సభ్యులు ట్రస్ట్ సహకరించిందన్నారు.





ట్రస్ట్ రెండవ సంవత్సరం వార్షికోత్సవానికి శెట్టురు మండలం, మాకోడికి గ్రామానికి పాఠశాల అదనపు గదిని సుందరంగా నిర్మించి, విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులకు బహుమతిగా ట్రస్ట్ అందించిందన్నారు. గత రెండు సంవత్సరాల నుండి ఉచితంగా మోడల్ పరీక్ష ఎగ్జామ్స్ నిర్వహిస్తూ, ప్రతిభను వెలికితీస్తూ ప్రభుత్వ ఉద్యోగ సాధనకు వెన్న ధన్నులుగా ట్రస్ట్ పేదల పక్షాన నిలబడిందన్నారు. పేదలకు సేవ అందించడంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సర్వతోనే సాధ్యమైతుందన్నారు. అభాగ్యులకు సేవలందించడం, పేద ప్రజల కష్టాన్ని పారదోలి, అండగా నిలవడమే ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమని ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలకు కృషి చేస్తున్న ప్రతి ధాతను ట్రస్ట్ భాగస్వాములే అని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరెన్నో సేవలు అభాగ్యులకు అందించడానికి ఎల్లప్పుడూ ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ కష్టాల్లో ఉన్న అభాగ్యుల పక్షాన నిలబడి సేవలందిస్తుందని ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ పేర్కొన్నారు.

# నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన నగరపాలక సంస్థ అధికారులు

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్**
ప్రజలకు ప్రభుత్వానికి అధికారులకు వారధిగా ఉంటూ.. పాఠకుల విశేష ఆదరణ సొంతం చేసుకున్న నేటి దినపత్రిక సూర్య 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను నగరపాలక సంస్థలోని వివిధ విభాగాల అధికారులు ఆవిష్కరించారు. నూతన సంవత్సరంలో నేటి దినపత్రిక సూర్య మరిన్ని మేటైన కథనాలతో పాఠకుల ఆదరాభిమానాలు చూరగొనాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో నేటి దినపత్రిక సూర్య కార్పొరేషన్ రిపోర్టర్ ఓబులేసు పాల్గొన్నారు.















# 30న చలో విజయవాడ నిరుద్యోగ రణభేరికి తరలిరండి

– ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి. సంతోష్ కుమార్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని ఈనెల 30న ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో విజయవాడ – నిరుద్యోగ రణభేరి కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి .సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో చలో విజయవాడ గోడపత్రికలను ఏఐవైఎఫ్ నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షలాది నిరుద్యోగ యువత తీవ్ర నిరాశ, అసంతృప్తిలో కూరుకుపోయారని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిన చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని 'కూటమి' ప్రభుత్వం యువత భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడం, నిరుద్యోగ భృతి అమలు చేయకపోవడం, నోటిఫికేషన్ల విడుదలలో నిర్లక్ష్యం వహించడం వల్ల లక్షలాది మంది యువత ఏళ్ల తరబడి ఎదురుచూపుల్లోనే మగ్గిపోతున్నారని ఆగ్రహం



వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులకు నిరసనగా నిరుద్యోగ యువత హక్కుల సాధన కోసం జనవరి 30న విజయవాడలో "నిరుద్యోగ రణభేరి -- చలో విజయవాడ" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రకటిస్తూ, తక్షణమే పూర్తి స్థాయి జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి, ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ భృతి అమలు చేయాలి, అన్ని ఖాళీ పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల చేసి భర్తీ చేయాలి, ఔట్?సోర్సింగ్--కాంట్రాక్ట్ విధానాలను రద్దు చేసి శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎసచవతీఈచఫ జిల్లా కార్యదర్శి కుల్లాయి స్వామి, నగర అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్, శ్రీనివాస్, నగర సహాయ కార్యదర్శి రాంబాబు, లిఖిల్, బందారు తేజ, ఎర్రప్ప, రియాజ్ ఖాన్, సుమంత్, చరణ్, దాధు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప, వైకాపా నాయకులు

**మడకశిర,మేజర్ న్యూస్:** వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని బుధవారం తాడేపల్లి లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద నియోజకవర్గ వైఎసచవతీఈచర్పి సమన్వయకర్త ఈరలక్కప్ప, మండల వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులను జగన్మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నియోజకవర్గం తాజా రాజకీయ పరిస్థితులను ఆయన నాయకులను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వ ఏడాదిన్నర పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అదేవిధంగా నియోజకవర్గ తాజా రాజకీయాలను వారు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవిత సత్యనారాయణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జయపద్మ హనుమంతు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిమ్మారెడ్డి, సర్పంచులు కరియన్న, శివ, ఎంపిటీసీలు సీనియర్ నాయకులు తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.


## మడకశిరలో 10వేల మందికి ఇళ్ల పట్టాల పంపిణీ మహోత్సవానికి కదలిరండి

– కన్వీనర్ కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి నాగరాజు





**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 21:** మడకశిర పట్టణంలో ఈనెల 23న జరిగే మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు కు సన్నద్ధమైన విషయం తెలిసిందే నని మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి మరియు ప్రధాన కార్యదర్శి నాగరాజు అన్నారు. వారు మాట్లాడుతూ మడకశిరలో పదివేల మంది కేజీల పట్టాల పంపిణీ మహోత్సవానికి తరలిరావాలని అలానే ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అంటే ఎమ్మెల్యే మాత్రమే కాదు పేద ప్రజల కష్టసుఖాలు తెలిసిన మనసున్న మారాజు అంటూ తెలియజేశారు. ఇందులో మండల పరిధిలోని 11 పంచాయతీ ఇళ్ల పట్టా పంపిణి లబ్ధిదారులు 2000 పైచిలుకమంది ఉండడం వారందరూ నియోజకవర్గ కేంద్రంగా జరిగే ఈ కార్యక్రమంలో భాగస్వామ్య పట్టాను శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండమల తిప్పే స్వామి చేతుల మీదుగా తీసుకొనుటకు లబ్ధిదారులు తరలిరావాలని మండల కన్వీనర్ కృష్ణమూర్తి మరియు ప్రధాన కార్యదర్శి నాగరాజు కోరారు.



## శుభకార్యంలో పాల్గొన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు

**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండలం గౌడనహళ్లి గ్రామంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ పుట్టమ్మ హనుమంతరాయప్ప,ఇంట్లో జరిగిన శుభకార్యానికి హాజరై కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రంగనాథ్ వైఎసచవతీఈచర్ కాంగ్రెస్ పార్టీ తాలూకా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు నరసింహ వైఎసచవతీఈచర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీలకంఠాపురం తిప్పేస్వామి హరే సముద్రం లక్ష్మీనారాయణ సర్వేగౌడ్, నారాయణ అబి అంజి తదితరులు.

## ఘనంగా ఎస్సీ కమిషన్ సభ్యులు రామాంజనమ్మ ప్రమాణస్వీకారం



**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మాజీ మంత్రి కె ఎస్ జవహర్ ఆధ్వర్యంలో ఎస్సీ కమిషన్ కార్యాలయంలో హిందూపురం లేపాక్షి మండలానికి చెందిన ఎన్ టి రామాంజనమ్మ నూతన ఎస్సీ కమిషన్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. అనంతరం నూతన సభ్యులకు చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామాంజనమ్మ ను ఎస్సీ కమిషన్ సభ్యులుగా నియమించడానికి సహకరించిన హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే సత్యసాయి జిల్లా అధ్యక్షులు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ప్రమాణస్వీకారం చేసిన ఎస్సీ కమిషన్ సభ్యులకు ఘనంగా సన్మానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం తెలుగుదేశం నాయకులు దళిత నాయకులు పి శివకుమార్ , కృష్ణప్ప నాగేంద్ర , టిడిపి యువ నాయకులు రాజు, కల్లూరు గ్రామ తెలుగుదేశం నాయకులు లేపాక్షి దళిత నాయకులు నరసింహామూర్తి, జీవన్ నరసింహులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మడకశిరలో 10వేల మందికి ఇళ్ల పట్టాల పంపిణీ మహోత్సవానికి కదలిరండి

– సింగల్ విండో ప్రెసిడెంట్ గణేష్



**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 21:** మడకశిర పట్టణంలో ఈనెల 23న జరిగే మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇళ్ల పట్టాల పంపిణి కార్యక్రమం ఏర్పాటు కు సన్నద్ధమైన విషయం తెలిసిందే నని వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ మడకశిరలో పదివేల మంది కేజీల పట్టాల పంపిణీ మహోత్సవానికి తరలిరావాలని అలానే ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అంటే ఎమ్మెల్యే మాత్రమే కాదు పేద ప్రజల కష్టసుఖాలు తెలిసిన మనసున్న మారాజు అంటూ తెలియజేశారు. ఇందులో మండల పరిధిలోని 11 పంచాయతీ ఇళ్ల పట్టా పంపిణి లబ్ధిదారులు 2000 పైచిలుకమంది ఉండడం వారందరూ నియోజకవర్గ కేంద్రంగా జరిగే ఈ కార్యక్రమంలో భాగస్వామ్య పట్టాను శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండమల తిప్పే స్వామి చేతుల మీదుగా తీసుకొనుటకు లబ్ధిదారులు తరలిరావాలని సింగల్ విండో ప్రెసిడెంట్ గణేష్ కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం





**పామిడి మేజర్ న్యూస్** మండలంలో (25-01-26)తేదీ ఆదివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి. లి వారు ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘువీర్ మరియు లైన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు .బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు కంటి చూపు మందగించిన వారిని పరీక్షించి అవసరమైతే అన్ని రకాల కంటి ఆపరేషన్లకు ఉచితముగా ఆపరేషన్లు చేస్తారు .శంకర కంటి ఆసుపత్రి వారు ప్రత్యేక బస్సుల్లో బెంగళూరుకు తీసుకెళ్లి ఆపరేషన్లు అనంతరం తిరిగి గమ్యస్థానాలకు చేరుస్తారని లైన్స్ క్లబ్ సభ్యులు తెలియజేశారు కంటి వైద్య శిబిరానికి హాజరయ్యే వారు రెండు ఆధార్ కార్డు జిరాక్స్ రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని తెలియజేశారు .ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని పామిడి మండల ప్రజలు మరియు పామిడి చుట్టూ ప్రక్కల ఉన్నటువంటి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపత నాయుడు మరియు రఘువీర్ కోరారు.

## 48 వ సారి రక్తదానం చేసిన వైసీపీ నాయకులు అయూబ్ బేగ్..



**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:** హిందూపురం మున్సిపాలిటీ 7వ వార్డ్ వైసిపి ఇన్చార్జ్ అయూబ్ బేగ్ పుట్టినరోజు సందర్భంగా బేగ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించి ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. పట్టణంలోని బైపాస్ రోడ్డు లో ఉన్న దీపు బ్లడ్ బ్యాంక్ లో రక్తదానం చేసిన అయూబ్ బేగ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ 48 సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని యువతకు పిలుపునిచ్చారు. వైసిపి ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డిలతో పాటు పురం వైసిపి కుటుంబ సభ్యులు అందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని రాజకీయంగా ముందుకు ఇంకా ఎదగాలని కోరారు అని ఆయన పేర్కొన్నారు. శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేగ్ బ్రదర్స్ అల్లా బకాష్ , రఫిక్ , సలీం, షాజహాన్, అయుబ్, సాదిక్, ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.